నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
1
మెదక్
మంగళవారం | 27 ఫిబ్రవరి 2024 | www.navatelangana.com

ఫార్మా కంపెనీ మా భూములు లాక్కోవద్దు



నవతెలంగాణ-చేగుంట

ఫార్మా కంపెనీ కోసం తమ జీవనాధారంగా ఉన్న భూము లను లాక్కోవద్దని మెదక్ జిల్లా కలెక్టర్‌ను రైతులు వేడుకున్నారు. ఫార్మా విలేజ్ ఏర్పాటు కోసం బి కొండాపూర్ గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూమిని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి, చేగుంట తహసీల్దార్ గియస్ ఉన్నిసా బేగం, ఆర్ఐ నర్సింగ్ యాదవ్, సర్వే రవీందర్ రెడ్డి, టీఎస్ఐఐసి, భూగర్భవనరుల శాఖ, పొల్యూషన్ శాఖల అధికారులు సోమవారం పరిశీలించారు. అయితే రైతులు తమ భూములను లాక్కోవద్దంటూ అధికారులను రైతులు అడ్డుకున్నారు. ఏండ్లుగా జీవనాధారంగా ఉన్న తమ భూములను లాక్కొని తమ బతుకులను రోడ్డు మీద వేయొద్దంటూ విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రపతి నిలయం సందర్శించిన గజ్వేల్ డిగ్రీ విద్యార్థులు



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించే అవకాశం గజ్వేల్ బాయ్స్ డిగ్రీ విద్యార్థులకు రావడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక బాయ్స్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా బొల్లారంలోని రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాల సందర్భంగా ఈ నెల 26 నుండి 28 వరకు విద్యార్థులకు రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించే అవకాశం దక్కిందన్నారు. ఈ అవకాశం కల్పించినందున కళాశాల నుండి దాదాపు 55 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా లో క్విజ్ పోటీలు, పుస్తక ప్రదర్శన, సైన్స్ ప్రదర్శనలో విద్యార్థులు పాల్గొన్నారన్నారు. క్షేత్ర పర్యటనకి కళాశాల అధ్యాపక బందం డాక్టర్ రమేష్ బాబు, బాలరాజు, డాక్టర్ భవాని, విజయ భాస్కర్ రెడ్డి, రామచంద్రం, డాక్టర్ కవిత, డాక్టర్ పెద్ది రాజు, లక్ష్మి నారాయణ, లావణ్య, రాజశేఖర్, కైలాష్ పాల్గొన్నారు.



గవర్నర్‌కు కూతురి వివాహ ఆహ్వాన పత్రిక అందించిన మంత్రి

నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్ర గవర్నర్ తమిళి సై సౌందర రాజన్‌కు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తన కూతురి వివాహ ఆహ్వాన పత్రికను అందించారు. సోమవారం రాజ్ భవన్‌కు వెళ్లిన ఆయన మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందించి గవర్నర్‌ను కలిశారు. ఈనెల 29వ తేదీన తన కూతురు త్రిష వివాహానికి హాజరుకావాలని ఆహ్వాన పత్రికను అందించారు.



ఏసీపీ మధును కలసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట ఏసీపీ మధును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మల యాదగిరి, నాయకులు మంతెన రాజు నరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మెరుగు రాజు పాల్గొన్నారు.

అదుపుతప్పి పల్టీ కొట్టిన కారు.. మరోకారుకు ఢీ



నవతెలంగాణ-కొండపాక

అదుపు తప్పిన కారు డివైడర్‌కు ఢీ కొట్టి మరో వైపు రోడ్డుపైకి వెళ్లడంతో అదే సమయంలో అటువైపుగా వస్తున్న కారు ఢీ కొట్టడంతో నలుగురికి గాయాలైన సంఘటన కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి శివారు లో రాజీవ్ రహదా రిపై సోమవారం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరా లు ఇలా ఉన్నాయి... కరీం నగర్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు తిమ్మారెడ్డిపల్లి శివారులో అదు పు తప్పి డివైడర్ కు ఢీ కొట్టడంతో మరో వైపు రోడ్డుపైకి వెళ్లింది. అదే సమ యంలో హైదరాబాద్ నుంచి కరీంనగర్ వెళ్తున్న కారు ఢీ కొట్టడంతో రోడ్డు కిందకు దూసుకుపోయి చెట్టుకు ఢీ కొట్టింది. దీంతో హైదరాబాద్ నుంచి కరీంనగర్‌కు కారు లో ప్రయాణిస్తున్న కరీంనగర్ డైరీ అడ్వైజర్ హనమంత్‌రెడ్డి, శోభన్, ప్రశాంత్‌ల తోపాటు హైదరాబాద్ వైపు వెళ్తున్న కారులో ఉన్న శోభన్‌కు గాయాలయ్యాయి. 108 అంబులెన్స్ సిబ్బంది మహేందర్, రమేష్ లు చేరుకొని క్షతగాత్రులను కారు లోంచి బయటకు తీసి సిద్దిపేట ప్రభుత్వాసు పత్రిలోచేర్పించారు.ఇద్దరు పరిస్థితి విషమంగా ఉందని హైదరాబాదుకు తరలించారు.

గాంధీ విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను అరెస్టు చేయాలి



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట మండలం బక్రీచెప్యాల గ్రామంలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని కొందరు దుండగులు ధ్వంసం చేయడం సరికాదని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం సిద్దిపేటలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఇలాంటి చర్యలకు పాల్పడిన దుండగులను గుర్తించి, వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. జాతిపితగా గుర్తింపు పొందిన మహాత్మా గాంధీ శాంతి మార్గంలో ఈ దేశానికి స్వతంత్రం తీసుకు వచ్చారని, వారిని ఆదర్శంగా తీసుకొని ఎన్నో దేశాలలో చాలామంది నాయకులు వారి హక్కులను సాధించుకున్నారని అన్నారు. గాంధీ, అంబేద్కర్ లాంటి నాయకుల విగ్రహాలను ధ్వంసం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఇలాంటి సంఘటన లు పునరావతం కాకుండా దుండగులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి కొండ్ల మల్లికార్జున్, మహాసభ కార్యదర్శి గంప శ్రీనివాస్, మహాసభ కార్యవర్గ సభ్యుల అయిత రత్నాకర్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులు, వాసవి క్లబ్ నాయకులు దాస అంజయ్య, పుల్లూరి శివకుమార్, గంప కష్ణమూర్తి, చింత రాజేంద్రప్రసాద్, అర్వపల్లి హరి, చకిలం రవి, పి శ్యాంసుందర్ రెడ్డి పాల్గొన్నారు.

అటవీ ప్రాంతంలో మేత మేసిన 45 మేకలు మృత్యువాత



నవతెలంగాణ-నార్సింగి

మండల పరిధిలోని మల్లన్నగుట్ట అటవీ ప్రాంతంలో మేత మేసిన 45 మేకలు మృత్యువాత పడ్డాయి. బాధితుడు వాల్లభాపూర్‌కు చెందిన బత్తుల సాయిలు తెలిపిన వివరాల ప్రకారం.. రోజూ మాదిరిగానే సోమవారం ఉదయం మేకలను మల్లన్నగుట్ట అటవీ ప్రాంతంలో మేపడానికి తీసుకువెళ్ళి ..సాయంకాలం తిరిగి తోలుకువస్తున్నాడు. ఈ క్రమంలో మేకలన్నీ నురుగు కక్కుకుంటూ ఎక్కడివక్కకడే పడి 45 మేకలు మృత్యువాత పడ్డాయి. కండ్ల ముందే మేకలన్నీ సచ్చిపోతుంటే ఏ చేయలేకపోయానంటూ బాధితుడు కన్నీటిపర్యంతమయ్యాడు. కాగా మేకల మృత్యువాత విషయమై మండల పశు వైద్య అధికారి జీవన్ ప్రతాప్‌ను ఫోన్‌లో సంప్రదించగా.. తాను ఉదయం వచ్చి పరిశీలించి మృతికి గల కారణాలు శోధిస్తామన్నారు. బీమా వచ్చే అవకాశాన్ని పరిశీలించి, ఒక వేళ బీమా వచ్చే పరిస్థితి లేక పోతే కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లి బాధితుడిని ఆదుకునే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. కాగా ప్రభుత్వమే తనను ఆదుకోవాలని బాధితుడు సాయిలు విజ్ఞప్తి చేశాడు.

పెట్రోల్ పంపులో విద్యుత్ ప్రమాదం

- విధులు నిర్వహిస్తున్న ఇద్దరి వ్యక్తులకు తీవ్ర గాయాలు



నవతెలంగాణ-కొల్చారం

పోతంశెట్టిపల్లి హెచ్‌పి పెట్రోల్ పంపులో సోమవారం విద్యుత్ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో విధులు నిర్వహి స్తున్న ఇద్దరి వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అంసానిపల్లి గ్రామానికి చెందిన గొల్పల మహేష్, చిన్నఘణపూర్ చెందిన కడాల కుమార్‌లు హెచ్‌పి పెట్రోల్ పంపులో గత కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్నారు. అయితే సోమవారం ఒక్కసారిగా విద్యుత్ ప్రమాదం జరిగి వారిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. అయితే మేనేజ్మెంట్ నిర్లక్ష్యం కారణంగానే ఈవిద్యుత్ ప్రమాదం జరిగినట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. సమాచారం అందుకున్న కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గురైన ఇద్దరు వ్యక్తులను అంబులెన్స్ సహాయంతో మెదక్ ఆసుపత్రికి తరలించారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మరో రెండు.. పథకాలు షురూ



- రూ.500లకే గ్యాస్ సిలిండర్
- 200 యూనిట్ల ఉచిత విద్యుత్
- ఆరు గ్యారంటీల్లో ముందడుగు
- లక్షలాది మంది పేద కుటుంబాలకు లబ్ధి
- పార్లమెంట్ ఎన్నికల వేళ పథకాల వైపు అడుగులు
- ఇచ్చిన మాట నిలబెట్టుకుంటం: మంత్రి దామోదర

కాంగ్రెస్ ప్రభుత్వం మరో రెండు సంక్షేమ పథకాల్ని షురూ చేయనుంది. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాల్ని కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ, సీఎం రేవంతర్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఇప్పటికే ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీని పది లక్షలకు పెంచడం వంటి పథకాల్ని అమలు చేయడంతో ప్రజల్లో మంచి స్పందన వస్తుంది. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల్ని అమలులో భాగంగా మరో రెండు పథకాల్ని షురూ చేయడం ద్వారా ప్రజల్లో భరోసా నింపాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోంది. ముఖ్యంగా గ్యాస్ అధిక ధరలు, విద్యుత్ బిల్లుల భారాల నుంచి పేదలకు ఉపసమనం కల్గించే దిశగా కాంగ్రెస్ సర్కార్ అడుగులు వేస్తోంది.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రెండు పథకాలు ప్రారంభం..

క్షకాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తోంది. రూ.500లకే గ్యాస్ సిలిండర్ పంపిణీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే పథకాలను మంగళవారం ప్రారంభించనున్నారు. ఈ రెండు పథకాలు కూడా కోట్లాది మందిపై ప్రభావం చూపనున్నాయి. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ ధరలు మండుతున్నారు. బీజేపీ పదేళ్ల పాలనలో గ్యాస్, పెట్రోల్, డిజీల్ ధరలు విపరీతంగా పెరిగాయి. ముఖ్యంగా గ్యాస్ సిలిండర్ ధర రూ.1155కు చేరింది. దీంతో పేదలే కాదు మధ్య తరగతి ప్రజలు సైతం గ్యాస్ బండ గుది బండగా మారిందని బాధపడ్డారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను గమనించిన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిపిస్తే గ్యాస్ సిలిండర్‌ను పెరిగే ధరలకు సంబంధంలేకుండా రూ.500లకే పంపిణీ చేస్తామని హామీ ఇచ్చింది. దీంతో ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపడంతో అధికారంలోకి వచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం మూడు నెల్లలోపే రూ.500లకే గ్యాస్ సిలిండర్‌ను అందజేసే పథకాన్ని ప్రారంభింస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 13.21 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిల్లో సింగిల్ సిలిండర్, డబుల్ సిలిండర్, సీఎస్ఆర్, దీపం, ఉజ్వల రకాలకు చెందిన కనెక్షన్లు ఉన్నాయి. రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికీ సబ్సిడీ గ్యాస్ సిలిండర్‌ను అందజేయనున్నారు. ఈ లెక్కన ఉమ్మడి మెదక్ జిల్లాలో 10 లక్షల కుటుంబాల వరకు రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకంలో లబ్ధి పొందే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే ఆయా గ్యాస్ ఏజెన్సీల ద్వారా వినియోగదారుల జాబితాలు తీసుకున్న ప్రభుత్వం తెల్లరేషన్‌కార్డు ప్రాతిపదికన అందరికీ ఇవ్వనుంది. అదే విధంగా పేద, మధ్య తరగతి కుటుంబాలకు 200 యూనిట్ల లోపు కరెంట్‌ను ఉచితంగా ఇవ్వనున్నారు. ఇప్పటికే మూడు జిల్లాల్లో విద్యుత్ శాఖ ద్వారా మొత్తం ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తుల్లో ఉచిత కరెంట్ కోసం దరఖాస్తు చేసిన వాళ్ల ఇంటింటికీ తిరిగి సర్వే చేశారు. 200 యూనిట్ల లోపు విద్యుత్‌ను వినియోగిస్తున్న గృహా వినియోగదారుల్ని గుర్తించారు. తెల్లరేషన్‌కార్డు ఉన్న కుటుంబాలకు ఉచిత విద్యుత్ పథకం వర్తించనుంది. పట్టణాల్లో అద్దె ఇంట్లో ఉంటున్న పేదలకు సైతం ఈ పథకం వర్తించేలా చూస్తున్నారని చెబుతున్నారు.

పార్లమెంట్ ఎన్నికల వేళ..

పార్లమెంట్ ఎన్నికల్లో ఏప్రిల్‌లో జరగనున్నాయి. మార్చి నెలాఖరుకు ఎన్నికల షెడ్యూల్ రానుంది. ఇంతలోపే ఆరు గ్యారంటీల్లో కీలకమైన రెండు పథకల్ని అమలు చేసేందుకు కాంగ్రెస్ సిద్ధమైంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీల హామీలను ప్రజలు విస్మశించి ఓట్లు వేశారు. అదే మాదిరి ఆరు గ్యారంటీలను అమలు చేయడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పొంది పార్లమెంట్ ఎన్నికల్లోనూ గెలవాలని సీఎం రేవంత్‌రెడ్డి బావిస్తున్నారు. రూ.500లకే సిలిండర్, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ పథకాల ప్రభావం వచ్చే ఎన్నికల్లో ఉంటుందనే అంచనాల్లో కాంగ్రెస్ ఉంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో రెండు పార్లమెంట్ నియోజకవర్గాల్లోనూ గెలవాలని చూస్తుంది. మెదక్, జహీరాబాద్ రెండు పార్లమెంట్ నియోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్ బలమైన పార్టీగా ఉంది. ఎక్కువ మంది ఎమ్మెల్యేలు గెలిచారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించబోయే మరో రెండు పథకాల ద్వారా ప్రజల్ని తమ వైపు తిప్పుకోవాలని చూస్తుంది.

ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారంటీల అమలు

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మరో రెండుపథకాల అమలు సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. ఇప్పటికే కొన్ని పథకాల్ని అమలు చేశామన్నారు. మంగళవారం మరో రెండు పథ కాలు ప్రారంభమవుతున్నాయన్నారు. మిగతా పథకాల్ని కూడా త్వరలోనే మొదలు పెడతామన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఖజనాను కొల్లగొట్టి అవినీతికి పాల్పడిందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఏ ఒక్క హామీని కూడా వదిలిపెట్టకుండా అన్ని పథకాలనూ అమలు చేసి తీరుతామన్నారు. ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమ లు చేస్తున్న పథకాలు, పరిపాలనా తీరును చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నా ప్రజలు నమ్మే పరిస్థితిలేదన్నారు.

\- మంత్రి దామోదర రాజనర్సింహ

190 కిలోల ఎండు గంజాయి స్వాధీనం

- సుమారు కోటి రూపాయల విలువ
- రెండు కార్లు సీజ్, అదుపులో ఐదు మంది నిందితులు
- వివరాలు వెల్లడించిన ఎస్పీ చెన్నూరి రూపేష్

నవతెలంగాణ-సంగారెడ్డి

అక్రమ రవాణా చేస్తున్న 190 కిలోల ఎండు గంజాయిని సంగారెడ్డి పోలీసులు పట్టుకున్నారు. దాని విలువ సుమారు కోటి రూపాయల వరకు ఉంటుందని అంచనా. ఈ ఘటనలో ఐదుమంది నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను సోమవారం సంగారెడ్డి పోలీస్ కార్యాలయంలోఎస్పీ రూపేష్ కుమార్ వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..

జిల్లా టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సోమవారం మధ్యాహ్నం సుమారు 12.30 గంటల సమయంలో పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా.. టీఎస్08 జీఎన్0001 అనే నెంబర్ గల బ్రీజా కారులో 150 కిలోలు, ఎంహెచ్01ఏఈ0284 అనే నెంబర్ గల హోండా సిటీ కారులో 40 కిలోల ఎండు గంజాయి మొత్తంగా 190 కిలోలు అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిందన్నారు. కాగా బ్రీజా కారు ఓనర్ కం డ్రైవర్ రాపర్తి సతీష్ ఈసీఐఎల్ హైదరాబాద్‌లో నివాసం ఉంటూ గత 5 ఏండ్లుగా తన సొంత కారులో వైజాగ్, హైదరాబాద్ నుంచి ముంబాయి హైవే మీదుగా గంజాయి అక్రమ రవాణా చేస్తూ మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో విక్రయిస్తు డబ్బులు సంపాదిస్తున్నాడు. అదే విధంగా సతీష్, గణేష్‌లు 150 కిలోల గంజాయిని బీదర్‌లో ఉన్న జియా, షబ్బీర్‌లకు అమ్మడానికి విక్రయించడానికి వెళ్తుతుండగా, అహ్మద్ మొహమ్మద్ ఆలంలు 40 కిలోల గంజాయిని ముంబాయిలో అమ్మడానికి వెళుతున్నట్లు తేలిందన్నారు. వారితో పాటుగా సచిన్ యాదవ్, షహీద్ మునీర్ షేక్‌లు ఆ కారుల్లో ఉన్నారని.. వారందరినీ అరెస్టు చేసినట్టు ఎస్పీ వివరించారు. ఈ గంజాయిని పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన ఇన్‌స్పెక్టర్ శివలింగం, మహేష్ గౌడ్, ఎస్ఐ సాయిలు, హెచ్‌సీలు ఇస్మాయిల్, శంకర్, నాయక్, గౌరి, పీసీలు అన్వర్, శశిధర్, నెల్సూరు, శ్రీహరి, నర్సింహులు, హరి, అరవిందలను జిల్లా ఎస్పీ అభినందించి.. రివార్డులు ప్రకటించారు.

మరో ఘటనలో ఇద్దరి దొంగల అరెస్టు..

రూ.10 తులాల బంగారం, 2.5 కిలోల వెండి, రూ.25 వేల నగదు, 20 అమెరికన్ డాలర్స్ స్వాధీనం

అమీన్‌పూర్ మండలం కిష్టారెడ్డిపేట పూర్‌లో నిర్వహించిన వాహన తనీఖీలో వరుస దొంగతనా లకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను పట్టుకున్నట్టు ఎస్పీ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.10 తులాల బంగారం, 2.5 కిలోల వెండి, రూ.25వేల నగదు, 20 అమెరికన్ డాలర్స్ స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..

సోమవారం ఉదయం అమీన్‌పూర్ మండలంలోని కిష్టారెడ్డిపేట గ్రామంలో అమీన్‌పూర్ పోలీసులు, టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ నేపథ్యంలో మోటార్ సైకిల్ పై వస్తున్న ఇద్దరు అనుమానిత వ్యక్తులను పట్టుకొని విచారించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్‌లోని రామంతాపూర్‌కు చెందిన బైక్ మెకానిక్ మున్నితం అమ్రాజ్ కుమార్ అలియాస్ అమర్ రాజ్‌కుమార్‌రెడ్డి, చాంద్రయాణ గుట్టకు చెందిన తిప్పనబోయిన సాయికిరణ్ అలియాస్ సాయి అనే ఇద్దరు వ్యక్తులు సుమారు 12 ఏండ్ల నుంచి స్నేహితులు. మద్యానికి, గంజాయికి అలవాటు పడిన వారిద్దరూ సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో చైన్ స్నాచింగ్, బైక్ దొంగతనాలు, ఇంట్లో దొంగతనాలు చేస్తూ.. వచ్చిన డబ్బుతో జల్సాలు చేసేవారు. వారిద్దరిపై హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 40కి పైగా దొంగతనం కేసులు ఉండగా.. పలుమార్లు జైలుకు కూడా వెళ్లి వచ్చారు. అమీన్‌పూర్ ఏరియాలో 3 దొంగతనాలకు పాల్పడినట్టు ఒప్పుకున్నారు. అయితే వారు అమీన్‌పూర్ ఏరియాల్లో మూడు దొంగతనాలు చేసినట్టు ఒప్పుకున్నారు. 16-12-2023 నాడు వెంకటరమణ కాలనీలో ఓ ఇంటి తాళం పగులగొట్టి 7 తులాల బంగారు ఆభరణాలు దొంగలిం చారు. 03-02-2024 నాడు పటేల్ గూడ గ్రామపం చాయతీ సమీపంలో ఒక బైక్‌పైవచ్చి మహిళ మెడలోని గొలు సు గుంజుకొని పారిపోయినట్టు తెలిపారు. 09-02-2024 ఉదయం 09.00 గంటల సమయంలో రాయల్ ఎన్ఫీల్డ్ బైక్‌పై వచ్చి వెంకటరమణ కాలనీలో ఒక మహిళ మెడలోని బంగారు గొలుసు గుంజుకొని పారిపోయా రన్నారు. ఉప్పల్ ఏరియాలో ఒక రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్, మలక్‌పేట ఏరియాలో ఒక డ్యూక్ బైక్, ఒక కేటీఎమ్ బైక్‌లను దొంగతనం చేశారు. మీర్‌పేట ఏరియాలో ఒక ఇంట్లో దొంగతనం చేసి బంగారం, వెండి వస్తువులు దొంగలించారు. కాగా మొత్తం 7 కేసులను చేధించినట్టు ఎస్పీ తెలిపారు. ఈ కేసు చేధనలో కృషి చేసిన అధికారులు పటాన్‌చెరు డీఎస్పీ పి.రవీందర్ రెడ్డి, అమీన్‌పూర్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్. సదా నాగరాజు, సిసియస్ ఇన్‌స్పెక్టర్స్ శివలింగం, మహేష్ గౌడ్, మరియు సిబ్బందిని ఎస్పీ అభినందించి, రివార్డులు ప్రకటించారు





పెన్నార్ పరిశ్రమంలో సీఐటీయూనే గెలిపించండి



నవతెలంగాణ-పటాన్‌చెరు

కార్మికుల కష్టసుఖాల్లో వెన్నంటు ఉండే సీఐటీయూనే పెన్నార్ కార్మిక సంఘం ఎన్నికల్లో గెలిపించాలని ఆ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్ పెన్నార్ కార్మికులకు పిలుపునిచ్చారు. పటాన్‌చెరు పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో ఆదివారం రాత్రి జరిగిన పెన్నార్ పరిశ్రమ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో మల్లికా ర్జున్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇస్నాపూర్ ఎంపీటీసీ సభ్యులు గడ్డం శ్రీశైలంలు పాల్గొని మాట్లాడారు. పెన్నార్ పరిశ్రమలో బిఆర్ టీయు అధికార గుర్తింపుగా యూని యన్‌గా ఉండి ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదన్నారు. వేతన ఒప్పందాన్ని మోసం చేసిందని, దగా చేసిందని విమ ర్శించారు. పరిశ్రమలో కార్మికులకు వేధింపులు, మెమోలు ఎక్కువయ్యాయన్నారు. క్యాంటీన్ రేట్లు పెంచారని, కార్మికుల సమస్యలు ఏ ఒక్కటి పరిష్కారానికి నోచుకోకపోవడం దారుణమన్నారు. కార్మికుల సమస్యల మీద అవగాహన ఉన్న సంఘం సీఐటీయూనే గెలిపిం చాలని తద్వారా.. మంచి వేతన ఒప్పందం, కార్మికుల సమస్యలు పరిష్కారానికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమ ంలో సీఐటీ యూ జిల్లా అధ్యక్షులు మల్లేష్, ఉపాధ్యక్షులు కే.రాజయ్య, పాండు రంగారెడ్డి, నాగేశ్వరరావు, పెన్నార్ పరిశ్రమ నాయకులు శేష గిరి, త్రిమూర్తులు, రాజు, జయకుమార్, పాండు రంగారెడ్డి, ఐఎన్‌టీసీ నాయకులు రెహమాన్, శివపాల్ పాల్గొన్నారు.

కాశీ లింగేశ్వర స్వామి స్థిర ప్రతిష్ట మహోత్సవాలు



నవతెలంగాణ-బెజ్జంకి

కాశీ లింగేశ్వర స్వామి ఆలయం.మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో నిర్మించిన ప్రత్యేక శివాలయం. ఈ ఆలయంలో యజ్ఞ, హోమ ప్రత్యేక పూజలతో శివలింగం, ధ్వజస్తంభ ప్రతిష్టాపన ఉత్సవాలకు సిద్ధమైంది. నవంబర్ 21, 2012న ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన గావించారు. సకల హంగులతో నిర్మాణం పూర్తిచేసుకున్న ఆలయం భక్తులు పూజలు చేసుకోవడానికి అందుబాటులోకి రానుంది. ఈ నెల 27 నుండి 29 వరకు కాశీ లింగేశ్వర స్థిర ప్రతిష్ట మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉత్తర తెలంగాణకే తలమానికంగా ఆలయం ప్రసిద్ధిగా నిలుస్తోందని ఆలయ అభివద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

ఆలయ ప్రత్యేకతలు

ఏక స్థూప శివలింగంపై 108 లింగాలను చెక్కబడ్డాయి. ఒక్క సారి శివలింగానికి పూజ చేస్తే 108 శివ లింగాలకు ఒకేసారి పూజ చేసే యోగ్యత లభించడం ప్రత్యేకత. సుమారు 42 పీట్ల ఎత్తుతో రాగితో రూపొందించిన ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించనున్నారు. లక్ష్మీపూర్ గ్రామంలో సుమారు మూడు రోజుల పాటు కాశీ లింగేశ్వర స్థిర ప్రతిష్టాపన మహోత్సవాలకు ఆలయం సిద్ధమైంది. మహో త్సవాలకు హాజరయ్యే భక్తులకు ఉచిత అన్నదాన సదుపాయం ఆలయ కమిటీ సభ్యులు కల్పించారు.

నేటి నుంచి సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరులోని తోకల కొండపై వెలిసిన అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు జగత్ కళ్యాణ కర్తయగు సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ఈ నెల 29 వరకు అత్యంత వైభవంగా జరుగుతాయని ఆలయ కమిటీ చైర్మన్ కోల రమశ్ గౌడ్, కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం నంగున వారు విలేకరులతో మాట్లాడుతూ రామాంజనేయ భజన మండలిచే నగర సంకీర్తన, సీతారామచంద్రస్వామి అర్చన, మంగళహారతులు, తీర్థ ప్రసాద వినియోగం జరుగుతుందన్నారు. ఈనెల 28న శకటో త్సవం, రామాంజనేయ భజన మండలి సభ్యుల కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ నెల 29న సీతారామచంద్ర స్వామి కళ్యాణం,అన్నదానం,హరికథ కార్యక్రమాలు ఉంటాయన్నారు.

ఆడబిడ్డలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చితే.. రాజకీయాల నుంచి తప్పుకుంటా



బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్

నవతెలంగాణ-సిద్దిపేట, తొగుట

'ఆర్థిక మంత్రిగా గతంలో నేను పని చేశాను. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు నాకు తెలుసు. కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్‌రెడ్డి ఆడబిడ్డలకు ఇచ్చిన హామీలు అన్నింటిని నెరవేర్చితే.. నేను రాజకీయాలనుంచి తప్పుకుంటా' అని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ విజయ సంకల్పయాత్రలో భాగంగా సోమవారం తొగుట మండలం చందాపూర్ నుంచి రోడ్ షో నిర్వహించి మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రానికి సిద్దిపేటకు చేరుకోగా.. వెంకటేశ్వర దేవాలయం వద్ద సభ ఏర్పాటు చేశారు. ఆయా సందర్భాల్లో ఈటల మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే కేసీఆర్ సీఎం అయ్యేవాడిని, కానీ ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఓటు వేస్తే ఏం లాభం లేదన్నారు. గతంలో బంగారాన్ని కుదవ పెట్టి దేశానికి అప్పులు తెచ్చేవారని, జీతాలు ఇచ్చేవారని, మోడీ పాలనలో అప్పులు లేవని, విదేశీ మారక నిల్వలు పెరిగాయన్నారు. పదో స్థానం నుంచి 5వ స్థానానికి వచ్చామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన పింఛన్, మహిళలకు రూ 2500, గ్యాస్ హామీలు నెరవేర్చారా అని ప్రశ్నించారు. బస్సు ప్రయాణం తప్ప వారు ఏమి ఇవ్వలేదన్నారు. కేసీఆర్ చేసిన అప్పులను తీర్చడం కోసం రింగ్ రోడ్డును అమ్మి రూ.7600 కోట్లు, భూములను అమ్మి కొంత డబ్బులు తెచ్చి అప్పులకు వడ్డీలను మాత్రమే కట్టాడని, లక్ష రుణమాఫీ చేయలేకపోయాడని, నేడు రేవంత్ రెడ్డి రెండు లక్షల రుణమాఫీ ఎలా చేస్తాడో చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, సీఎంగా రేవంత్ రెడ్డి అవుతానని అనుకోలేదని అందుకే అలాంటి హామీలు ఇచ్చారని ఎద్దేవా చేశారు. మల్లన్నసా గర్‌లో 9 గ్రామాలు మునిగిపోయాయని.. ఆ రైతులు అడ్డా మీద కూలీగా మారిపోయారన్నారు. ఇండ్లు పోయిన వారికి 250 గజాల జాగా ఇస్తామని హామీ ఇచ్చి.. ఎన్నికల సమయంలో రాత్రికి రాత్రే కలెక్టర్‌ని తెచ్చి దొంగ పట్టాలు ఇచ్చారని, అవి పనికి రాకుండా పోయాయన్నారు. ప్రాజెక్టుల నిర్మాణానికి బీజేపీ వ్యతి రేకం కాదన్నారు. కానీ వెలకట్టలేని బంధం వదిలిపెట్టి వచ్చిన కుటుంబానికి మీరు ఇచ్చే భరోసా ఏమిటి ? వారిని దిక్కులేకుండా చేసింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. కానీ నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన మోడీ.. పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమాల్లో సిద్దిపేటలో జిల్లా అధ్యక్షులు మోహన్‌రెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులురాణి రుద్రమ, వంగ రామచ ంద్రారెడ్డి, రామచందర్ రావు, విద్యాసాగర్, మహేష్, శ్రీకాంత్ రెడ్డి లక్ష్మీనరసయ్య మార్కండేయులు, తొగుటలో జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి విభీషన్ రెడ్డి, మండల అధ్యక్షుడు, తుక్కాపూర్ మాజీ సర్పంచ్ చిక్కుడు చంద్రం, బొడ్డు నర్సింలు, ఎంపీటీసీ కంకణాల నర్సింలు, మాజీ ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని కృష్ణాపూర్ గ్రామానికి చెందిన మాజీ స్కూల్ చైర్మెన్ కుమ్మరి రాములు కుమారుడి వివాహం సోమవారం జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి సిర్గాపూర్ మండల ఎంపీపీ మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ కల్హేర్ మండలాధ్యక్షులు రామ్‌సింగ్, కృష్ణపూర్ గ్రామ సర్పంచ్ కిష్టారెడ్డి, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి భూమయ్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సంగారెడ్డి

2

మంగళవారం | 27 ఫిబ్రవరి 2024 | www.navatelangana.com

మంతూరులో నూతన సీసీరోడ్లు ప్రారంభం



నవతెలంగాణ-పుల్కల్

మండల పరిధిలోని మంతూర్ గ్రామంలో ఎంజీఎన్ఆర్ఇజీఎస్ కింద రూ.15 లక్షలతో పలు వార్డుల్లో సీసీరోడ్ల నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు దుర్గారెడ్డి చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ గ్రామంలో సీసీరోడ్లు తప్పా.. మట్టి రోడ్లు కనిపించకూడదనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. అందోల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలోనే ముందంజలో ఉంచేందుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ సత్తార్ పటేల్, మాజీ సర్పంచ్ గడీల నర్సింలు, పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విత్తన శుద్ధితో పంటలకు మేలు



నవతెలంగాణ-వట్‌పల్లి

విత్తన శుద్ధితో పంటలకు మేలు కలుగుతుందని రావాఫె విద్యార్థులు రైతులకు తెలిపారు. మండల కేంద్రంలోని ఓ రైతు వ్యవసాయ పొలంలో ప్రయోగాత్మకంగా రైతులకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రైతులకు పలు రకాలైన సూచనలను సలహాలను అందజేశారు. తద్వారా విత్తనం, మట్టి ద్వారా సంక్రమించే వ్యాధికారక జీవులు మరియు విత్తన నిలువ గురించి క్లుప్తంగా వివరించారు. విత్తనాలను సౌరశక్తికి గురి చేయడం కండిషన్డ్ వాటర్‌లో ముంచడం మొదలైన వాటి గురించి తెలిపారు. విత్తన శుద్ధి చేయడం వల్ల వ్యాధుల నివారణతోపాటు.. తెగుళ్ల నుంచి మొక్కలకు రక్షణ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్, వికాస్, ఆమాన్, ప్రశాంత్, శివ, సంతోష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ పోటీ విజేతలకు బహుమతి ప్రదానం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ పేరిట నగరంలోని ఎల్బీ స్టేడియంలో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఆధ్వర్యంలో బంజారా క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఆదివారం నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ విజేతలకు వరప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా ట్రోఫీతో పాటుగా ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బంజారా క్రీడాకారులను వెలుగులోకి తీసుకు వచ్చేందుకు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇది గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యాలను ప్రదర్శించేందుకు మంచి అవకాశమన్నారు. క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభతో ఇండియా జట్టులోకి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొనడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రమదానం

నవతెలంగాణ-జోగిపేట


జోగిపేట లయన్స్ క్లబ్, జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రి సంయుక్తంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా సోమవారం జోగిపేటలోని సాయి లక్ష్మీ ఆసుపత్రి ఆవరణలో శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆస్పత్రి ఆవరణలో చెత్తాచెదారాన్ని శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీ ఆసుపత్రి ఆవరణలో పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ డాక్టర్ కే. అనంతరెడ్డి, లయన్స్ క్లబ్ జిల్లా చైర్‌పర్సన్ రాంబాబు, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ రమేష్, క్లబ్ ఉపాధ్యక్షులు పి. సంతోష్, సభ్యులు జీ. సంతోష్, ఏఎన్ఎం భూమమ్మ, స్టాఫ్ నర్స్ ఆలియా, సిబ్బంది రాజు, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ అమరవీరుడు లక్ష్మణ్ యాదవ్‌కు ఘన నివాళ్లు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ ప్రాంతానికి చెందిన తెలంగాణ అమరవీరుడు సిరిగిరి లక్ష్మణ్ యాదవ్ 14వ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం ఆయన స్వగ్రామమైన హోతి(బి) గ్రామంలోని సమాధివద్ద, అలాగే లక్ష్మణ్ యాదవ్ స్తూపం వద్ద బీఆర్ఎస్ నాయకులు ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మలి దశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో లక్ష్మణ్ యాదవ్ ప్రాణ త్యాగాన్ని నాయకులు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు నామ రవి కిరణ్ మాట్లాడుతూ.. అమరవీరుల కుటుంబాలకు ఆనాటి ఉద్యమ సారథి, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు రూ.10 లక్షల ఆర్థిక సాయం, కుటుంబ సభ్యుల్లో అర్హులైన ఒకరికి ప్రభుత్వ ఉద్యోగాన్ని ఇచ్చారని గుర్తు చేశారు. ఉద్యమకారులకు, అమరవీరుల వీరుల కుటుంబ సభ్యులకు 250 గజాల స్థలం, ప్రతినెలా పెన్షన్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. వెంటనే వాటిని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు నారాయణ యాదవ్, ఇప్పపల్లి సహకార సంఘం చైర్మన్ మచ్చేందర్, పట్టణ పార్టీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ యాకూబ్, సామాజిక వేత్త పెద్దగొల్ల నారాయణ, పర్వేజ్ పటేల్, రాజా రమేష్ యాదవ్, నరేష్ రెడ్డి, మహమ్మద్ గౌస్, శేఖర్,లక్ష్మణ్ యాదవ్‌కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



జిన్నారంలో కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

నవతెలంగాణ-జిన్నారం

ఎంపీపీ రవీందర్‌గౌడ్‌కు సంబంధించిన అవిశ్వాస తీర్మానంపై కోర్టు స్టే విధించడంతో మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలను జరిపారు. ఈ మేరకు ఎంపీపీ రవీందర్‌గౌడ్‌ను మండల పరిషత్ సమావేశ మందిరంలో పలువురు నాయకులు, ఎంపీటీసీలు ఘనంగా సన్మానించారు. కాగా బీఆర్ఎస్‌కు చెందిన ఎంపీటీసీలు ఇటీవల జిన్నారం ఎంపీపీ రవీందర్‌గౌడ్‌పై అవిశ్వాసానికి సంబంధించిన ఫిర్యాదులు చేయడం.. అవిశ్వాస సమావేశం తేదీలు వెలువడడం, అంతలోనే ఎంపీపీ రవీందర్‌గౌడ్ కోర్టును ఆశ్రయించడం, కోర్టు స్టే ఇవ్వడం దరిమిలా జరిగాయి. స్టే వల్ల అధికారులు అవిశ్వాసం వాయిదా వేస్తూ (నిలుపుదల)తిరిగి నోటీసులు పంపించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎంపీపీ రవీందర్‌గౌడ్‌ను ఘనంగా సన్మానించి సంబురాలు జరిపారు. ఈ క్రమంలోనే ఎంపీపీ రవీందర్ గౌడ్ బృందం బొంతపల్లి వీరభద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జిన్నారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సోలక్‌పల్లి దాసరి శ్రీకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే కృష్ణ, ఉపాధ్యక్షులు కలాలి రాజు గౌడ్, జిన్నారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ గౌడ్, యువనేత నరేష్, ఎంపీటీసీలు జానా బాయ్, కోరబోయిన లావణ్య నరేష్, ఇమామ్ నగర్ మల్లేష్, భాస్కర్, విష్ణుమూర్తి, కరుణాకర్, ప్రవీణ్, రవి బృందం పాల్గొన్నారు.

5న జిన్నారం మండల సభ

నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని మార్చ్ 5న ఉదయం 11 గంటలకు ఎంపీపీ అధ్యక్షులు దమ్మ గౌని రవీందర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించనున్నట్టు ఎంపీడీవో అరుణ రెడ్డి తెలిపారు. అధికారులు సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

బాధితురాలికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-కల్హేర్

మండల కేంద్రమైన సిర్గాపూర్ గ్రామానికి చెందిన హెచ్పి గ్యాస్ ఏజెన్సీ బాబు సోదరుడు గోపాల్ భార్య ప్రియాంక అనారోగ్యంతో హైదరాబాద్‌లోని వెల్‌నేస్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నది. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్‌రెడ్డి సోమవారం హైదరాబాదులోని వెల్నెస్ ఆసుపత్రికి వెళ్లి బాధితురాలిని పరామర్శించారు. అనంతరం ఆమె ఆరోగ్యం గురించి హాస్పిటల్ డాక్టర్‌ను అడిగి తెలుసుకుని.. అన్ని విధాలుగా బాధితురాలికి వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణ నాయక్, రమేష్, రాజు, తుకారాం,సాయిరెడ్డి, చింటు, కుటుంబ సభ్యులు బాబు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

చెరువు, కుంటలను భూకబ్జాదారుల నుంచి రక్షించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



నవతెలంగాణ-సంగారెడ్డి

చెరువులు, కుంటలను భూకబ్జాదారుల నుంచి రక్షించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చెరువులు, కుంటలను భూ కబ్జాదారుల నుంచి రక్షించాలని, శాటిలైట్ డిజిటల్ సర్వే చేసి ఎఫ్‌టీఎల్ హద్దురాళ్లు ఏర్పాటు చేయాలన్నారు. అక్రమంగా కబ్జా చేసిన వారిని అరెస్ట్ చేసి.. ల్యాండ్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. సంగారెడ్డి పరిధిలోని నక్కవాగులో ఇసుక మాఫియా ఇష్టారీతిన జరుగుతున్నదని.. కృత్రిమ ఇసుక తయారు చేస్తున్నారన్నారు. ఒకవైపు అధికారులు దాడులు చేస్తునప్పటికీ.. నిర్వాహకులు మాత్రం అక్రమంగా మట్టిని సేకరించి ఇసుక తయారు చేస్తున్నారన్నారు. దర్జాగా జేసిబిలు ఏర్పాటు చేసి మట్టి దందాలు చేస్తున్నారన్నారు. సదాశివపేట, జహీరాబాద్, సంగారెడ్డి, అందోల్ ఏరియాల్లో విచ్చలవిడిగా మట్టి దందాలు కొనసాగుతున్నాయన్నారు. అధికారులు స్పందించి చెరువులు, కుంటలు రక్షించాలన్నారు. అంతేకాకుండా మట్టి, ఇసుక మాఫియా పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామచందర్, నాయకులు నర్సింహులు, భూషణం, చంద్రన్న తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీలో ఫోటో తీసే విధానాన్ని ఎత్తేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఉపాధి హామీ పని ప్రదేశంలో ఫోటో తీసే విధానాన్ని ఎత్తివేయాలని, బకాయిలను వెంటనే ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బి.రామచందర్, ఎం. నర్సిములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని స్థానిక కేవల్ కిషన్ భవన్‌లో సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పని ప్రదేశంలో ప్రతీ కూలి ఫోటో తీసి అప్లోడ్ చేయడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. కూలీలకు కొలతలు ఆధారంగా పనులు కల్పిస్తున్నప్పుడు ఫోటోలు ఎందుకని ప్రశ్నించారు. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించని ప్రభుత్వాలు ఫోటోల పేరుతో కూలీలను పనులకు దూరం చేసే విధంగా ఉన్నాయన్నారు. జాబ్ కార్డుకు అకౌంట్ ఆధార్ అనుసంధానం చేయడం అంటే ఆధార్ లేని పేదలను ఉపాధి నుండి దూరం చేయడమేనన్నారు. కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్లు మాఫీ చేసినట్టు కూలీలకు రోజు కూలి రూ.800 ఇవ్వాలని, సంవత్సరంలో అడిగినన్ని రోజులు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనులు గ్రామంలో మూడు నాలుగు చోట్ల నడుస్తున్నప్పుడు ఫీల్డ్ అసిస్టెంట్ అన్నిచోట్లకు తిరగడానికి వాహన సదుపాయం కల్పించాలన్నారు. ఉపాధి హామీ నిర్వీర్యం చేయాలని చూస్తే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వాన్ని కూలీలు ఇంటికి పంపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి.ఏషోబు,కే.చంద్రన్న తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యల పరిష్కారంలో మోడీ ప్రభుత్వం విఫలం



నవతెలంగాణ-సంగారెడ్డి

రైతుల సమస్యలు పరిష్కరించడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ అన్నారు. ఢిల్లీలో మోడీ ప్రభుత్వం రైతులపై కాల్పులు జరపడాన్ని నిరసిస్తూ సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన, ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి.మహబూబ్ ఖాన్ అధ్యక్షత వహించారు. అనంతరం జలాలుద్దీన్ మాట్లాడుతూ.. రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. రైతాంగానికి వ్యతిరేకంగా తెచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ వెళ్తున్న హర్యానా, పంజాబ్, ఇతర రాష్ట్రాల రైతులపై ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో మోడీ ప్రభుత్వం పోలీసులతో లాఠీఛార్జ్ చేయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గత పోరాటంలో ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని, రైతంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో ఎస్‌కెఎస్ ఆధ్వర్యంలో రైతులు చేస్తున్న పోరాటానికి తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహబూబ్ ఖాన్, సీనియర్ నాయకులు వజీర్ బేగ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ముస్తఫా నర్సింలు, సాధకలి సంజీవరెడ్డి, మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రుబీనా బేగం, ఆర్.లక్ష్మి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఖచ్చితమైన వాతావరణ అంచనాలకు సమిష్టి కృషి అవసరం

గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ విజయ్ తల్లా ప్రగడ



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఖచ్చితమైన వాతావరణ అంచనాలకు అన్ని విభాగాల నుంచి సమిష్టి కృషి అవసరమని అమెరికాలోని పర్యావరణ మోడలింగ్ కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ విజయ్ తల్లా ప్రగడ స్పష్టీకరించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'వాతావరణం, వాతావరణం యొక్క సంఖ్యాపరమైన అంచనాలో పురోగతి: సవాళ్లు-అవకాశాలు' అనే అంశంపై సోమవారం నిర్వహించిన ఆతిథ్య ఉపన్యాసంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఖచ్చితమైన వాతావరణ అంచనాల సవాళ్లను పరిష్కరించడానికి భావితరం శాస్త్రవేత్తలకు శిక్షణ ఇవ్వడం యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ విజయ్ నొక్కి చెప్పారు. వాతావరణ అంచనా నమూనాల భాగాలు, వేగం, ఖచ్చితత్వం మధ్య ఉన్న వ్యత్యాసాలు, విపత్తు నిర్వహణలో సంఖ్యాపరమైన అంచనాల పాత్ర గురించి చర్చించారు. తుఫాను విశ్లేషణ, ముందస్తుగా పసిగట్టే వ్యవస్థ (హెచ్ఎఫ్ఎస్), విపత్తు సంసిద్ధత కోసం ఉష్ణమండల తుఫాను అంచనాలను మెరుగుపరచడంలో దాని పాత్రను కూడా ఆయన నిశదీకరించారు. పర్యావరణంపై గ్రీన్ హౌస్ ప్రభావం గురించి డాక్టర్ విజయ్ ఆందోళన వ్యక్త పరుస్తూ, ఎన్నినో, లానినా వంటి వాతావరణ మార్పుల ప్రభావాలను వివరించారు. గాలి, సముద్ర ఉష్ణోగ్రతల్లో ప్రపంచ సగటు పెరుగుదల, మంచు కరిగి సముద్ర మట్టాలు పెరగడం ద్వారా వాతావరణ వ్యవస్థ వేడెక్కడాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. పలువురు అధ్యాపకులు, విద్యార్థులు సంధించిన ప్రశ్నలకు సవివర జవాబులిచ్చి ఆకట్టుకున్నారు.తొలుత, భౌతిక శాస్త్ర అధ్యాపకుడు ప్రొఫెసర్ టి.విశ్వం అతిథిని స్వాగతించగా, కార్యక్రమ నిర్వాహకుడు డాక్టర్ ఐ.వీ.సుబ్బారెడ్డి వందన సమర్పణ చేశారు. పలువురు భౌతికశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ విజయ్‌ను శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.

మల్లన్న ఆశీస్సులతో ప్రజలంతా సల్లంగా ఉండాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు

మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సల్లగా ఉండాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. పటాన్‌చెరు మండలం కర్దనూర్ గ్రామంలో ఎంతో వైభవంగా నిర్వహిస్తున్న మల్లన్న స్వామి జాతరలో సోమవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో నిర్వహించే జాతర, ఉత్సవాలతో గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ నెలకొనడంతో పాటు గ్రామవస్థుల మధ్య ఐక్యత వెల్లివిరుస్తుందన్నారు. అనాదిగా వస్తున్న మన ఉత్సవాలను, జాతరాలను ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపు నిచ్చారు. మలన్న స్వామి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని ఆ స్వామి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వడ్డే కుమార్, శ్రీనివాస్, శివయ్య, విజయ్, రాజేష్, రాం ప్రసాద్, భూపాల్, దుర్గయ్య, మౌళి, దుర్గ, వీరేష్, వెంకట్, విక్రమ్, సాయి, జాతర నిర్వాహకులు, ఎస్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.



కొండాపూర్ ఎంఈఓను సస్పెండ్ చేయాలి

- ప్రజావాణిలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంయుక్త ఇంటర్నేషనల్ స్కూల్ పర్మిషన్ లేకుండా నడిపించ దానికి కొండాపూర్ ఎంఈఓ భీమ్‌సింగ్ సహకరించారని.. కాబట్టి ఆయన్ను వెంటనే సస్పెండ్ చేయాలని సోమవారం జరిగిన ప్రజావాణిలో కలెక్టర్ వల్లూరి క్రాంతికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా కొండాపురం మల్కాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల సంయుక్త ఇంటర్నేషనల్ పేరుతో పాఠశాలలో ఒక్కొక్క విద్యార్థి వద్ద రూ.40 వేల నుంచి లక్ష నలభై వేల వరకు ఫీజులు వసూలు చేశారన్నారు. అయితే ఆ పాఠశాలకు ఇంటర్నేషనల్ పర్మిషన్ రాకపోవడంతో ఆ పేరును తొలగించి సంయుక్త స్కూల్‌గా నిర్వహిస్తున్నారన్నారు. అయితే ఇంటర్నేషనల్ పేరు చెప్పి విద్యార్థులను వారి తల్లిదండ్రులను సదరు పాఠశాల యాజమాన్యం మోసం చేసిందన్నారు. అధికారులు స్పందించి తవకు 50శాతం ఫీజలు రిటర్న్ ఇప్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. అడ్మిషన్లు ఆపాలని యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని స్కూల్ ముందు ధర్నా చేస్తూ.. ఈ విషయాన్ని కొండాపూర్ మండల అధికారి భీమ్‌సింగ్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. అయినప్పటికీ ఆ స్కూల్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా యజమాన్యంతో మాట్లాడి వెళ్లిపోయారని గుర్తు చేశారు. అలాంటి అధికారులు ఉండడం వల్ల విద్యా వ్యవస్థ నాశనమైతునప్పదని ఆరోపించారు. వెంటనే సదరు అధికారిను సస్పెండ్ చేయాలన్నారు. అసత్య ప్రచారాలతో అడ్మిషన్ తీసుకొని మోసం చేస్తున్న సంయుక్త హై స్కూల్ యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని లేని యెడల జిల్లావ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామన్నారు. తల్లిదండ్రులు చెల్లించిన ఫీజులో 50శాతం తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింటూ, కార్తీక్, రవి, కిరణ్ గౌడ్ ఉన్నారు.

పాత పద్ధతిలోనే ప్రమోషన్స్ కల్పించాలి

- అంగన్వాడీ ఉద్యోగుల బకాయి వేతనం వెంటనే చెల్లించాలి
- కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా
- అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-సంగారెడ్డి

అంగన్వాడీ హెల్పర్లకు పాత పద్ధతిలోనే ప్రమోషన్స్ సౌకర్యం కల్పించాలని.. అంగన్వాడీ ఉద్యోగుల బకాయి వేతనం వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించి.. అనంతరం అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఐసీడీఎస్‌లో రాష్ట్రవ్యాప్తంగా 9 వేల అంగన్వాడీ ఉద్యోగుల పోస్టులు ఖాళీ ఉన్నాయని.. ప్రభుత్వం ఈ పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించడం సంతోషకరమన్నారు. ఈ పోస్టుల్లో అంగన్వాడీ హెల్పర్లకు పాత పద్ధతిలో పదో తరగతి పాసైన వారికి ప్రమోషన్ సౌకర్యం కల్పించకుండా ఇంటర్ విద్యార్హత పెట్టారని.. దాంతో అనేక ఏండ్లుగా పనిచేస్తున్న ఆయాలకు నష్టం జరుగుతుందన్నారు. ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకొని పాత పద్ధతిలోనే ఎస్ఎస్‌సీ పాసైన వారికి ప్రమోషన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రమోషన్ వయస్సును 50 ఏండ్లు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ సెంటర్లలో గత 30, 40 ఏండ్లుగా తక్కువ వేతనంతో అనేక పనులు చేస్తున్న వారికి కనీస వేతనం లేదని.. భవిష్యత్తులో ప్రమోషన్ ఉంటుందని ఆశతో పనిచేస్తున్నారన్నారు. అలాంటి వారికి అన్యాయం చేయకుండా ప్రభుత్వ రిక్రూట్మెంట్‌లో పాత పద్ధతిలోనే వారికి అవకాశం కల్పించాలని కోరారు. అంగన్వాడీ ఉద్యోగులకు జనవరి వేతనం ఇప్పటివరకు రాకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. వెంటనే వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు బాబురావు, రేణుక, స్వప్న, మౌనిక, సంతోష, లక్ష్మి, భూదేవి, సుగుణ, సావిత్రి, సుమలత పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి

- అదనపు సానిటరీ ఇన్‌స్పెక్టర్ విజయబాబును ఉద్యోగం నుంచి తొలగించాలి
- కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల ధర్నా



నవతెలంగాణ-సంగారెడ్డి

మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని.. అదనపు సానిటరీ ఇన్‌స్పెక్టర్ విజయబాబును ఉద్యోగం నుంచి తొలగించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం డీఆర్ఓ పద్మజరాణికి వినతిపత్రం అందజేశారు. అనంతరం యాదగిరి మాటాడుతూ.. విజయబాబు శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా వచ్చిన తర్వాత గత 20 ఏండ్ల నుంచి సంగారెడ్డి మున్సిపల్‌లో పని చేస్తున్న 19 మంది కాంట్రాక్ట్ కార్మికులను నోటీసులు ఇవ్వకుండా తొలగించాడన్నారు. తొలగించిన కార్మికుల స్థానంలో లక్షల రూపాయలు తీసుకొని 19 మందికి ఉద్యోగాలు ఇచ్చారన్నారు. అందులో విజయబాబు కుటుంబ సభ్యులను నల్గొండ నుంచి తీసుకువచ్చి ఇక్కడ ఉద్యోగం ఇచ్చారని ఆరోపించారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన కార్మికులను అక్రమంగా తొలగించిన అదనపు సానిటరీ ఇన్‌స్పెక్టర్ విజయ్‌బాబుని ఉద్యోగం నుంచి తొలగించి, తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విధులు బహిష్కరిస్తాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు సువర్ణ, శ్రీనివాస్, రాజు, సంగీత, నర్సింలు, లక్ష్మీనారాయణ, యాదగిరి, రాజేష్, మల్లేశం, సంగీత, బాలావణి, మల్లేశం,మల్లేశం,అమృతమ్మ,రాజు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా స్టూడెంట్స్ లెడ్ కాన్ఫరెన్స్-2

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని స్థానిక శాంతినగర్‌లో గల సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో సోమవారం 5వ, 6వ తరగతికి చెందిన ఐఐటి, జనరల్ విద్యార్థులు 'స్టూడెంట్స్ లెడ్ కాన్ఫరెన్స్ -2' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా సరస్వతీ మాతా చిత్రపటం ఎదుట జ్యోతి ప్రజ్వలన గావించి, పటాన్ని పూలమాలతో అలంకరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సెయింట్ ఆంథోనిస్ విద్యాసంస్థల అధినేత ఈ.సలోమోన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత ఆధునికయుగంలో నూతన విద్యావిధానంతో పరుగులు పెడుతున్న నేటి ఈ పోటీ కంప్యూటర్ టెక్నాలజీ యుగంలో 5వ, 6వ తరగతిలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే ప్రతి విషయాన్ని సులభంగా అర్థం చేసుకొని పది మందికి మంచి సందేశం ఇవ్వాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్టు చెప్పారు. వివిధ రకాల చాట్స్‌పై తమలో నిగూఢంగా దాగి ఉన్న విషయ విజ్ఞానాన్ని ఎదుటివారికి అర్థమయ్యే విధంగా స్పష్టంగా రాసి.. వాటికి సంబంధించిన బొమ్మలు గీసి ప్రయోగాత్మకంగా చక్కగా కాన్సెప్ట్ తయారు చేసి సులభంగా వ్యక్తం చేశారన్నారరు. ఇలా చేయడం ద్వారా విద్యార్థుల్లో పోటీతత్వం పెరిగి, చదువుల్లో, క్రియేటివిటీలో చురుగ్గా పాల్గొని చక్కగా రాణిస్తారన్నారు. ఇలాంటి ఆక్టివిటి చేసి నిజ జీవితంలో వాటిని వాడడం ఎలా అనేది కూడా సులభంగా, చక్కగా నేర్చుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆంథోనీస్ , పాఠశాల ప్రిన్సిపాల్ ఈ.కరుణాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఈ.అరుణారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ హెడ్ జయబాలరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఈ.విజయ కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-మెదక్



ప్రజావాణి కార్యక్రమంతో ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కారం చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి జిల్లా వ్యాప్తంగా 81 అర్జీలు వచ్చాయి. భూ సమస్యల పరిష్కారం కోసం 32, పెన్షన్ కోసం 4, ఉపాధి కోసం 5, ఇతర సమస్యలపై 40 అర్జిలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయాలంటే అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ పథకాలకు కావలసిన అర్హతలను బట్టి వారికి మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా మైనింగ్ అధికారి జయరాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

నవతెలంగాణ-చిన్న శంకంపేట



అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్సై నారాయణ గౌడ్ అన్నారు. సోమవారం అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బాకీర్తిపల్లి గ్రామ శివారులో గల వాగులో నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న సూరారం గ్రామానికి చెందిన చింతల సత్యనారాయణకు చెందిన ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు తెలిపారు. ట్రాక్టర్ (టీఎస్ 35 బి 5771)ను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు.

ఘనంగా మల్లన్న జాతర ఉత్సవాలు

నవతెలంగాణ-వెల్దుర్తి



మండలంలోని యశ్వంతర పేటు గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లన్న జాతర ఉత్సవాలను సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మల్లన్న దేవునికి ఒగ్గు కళాకారులతో మల్లన్న ఒగ్గు కథ చెప్పి భక్తులను పరవశింపజేశారు. డోలు వాయిద్యాలతో యాదవ సంఘం సభ్యులు కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ఎదురుగా వెళ్లి సాదరంగా ఆహ్వానించారు. ఆవుల రాజిరెడ్డి మల్లన్న దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదవుల ఇలవేల్పు దేవుడు మల్లన్న దీవెనలు అందరికీ ఉండాలని కోరుకుంటున్నారు. అనంతరం యాదవ సంఘం సభ్యులు శాలువాలతో సన్మానించారు.

దుర్గామాతను దర్శించుకున్న జోగిని రాధిక

నవతెలంగాణ-పాపన్నపేట



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గామాతను జోగిని రాధిక సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జోగినిలను ప్రజలు చిన్న చూపు చూడడం సరికాదన్నారు. ప్రజలందరూ సుఖంగా ఉండాలని వ్యవసాయదారులు బాగుండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు. ఏడుపాయల చైర్మన్ బాలా గౌడ్ జోగిని రాధికను సన్మానించారు. ధర్మకర్తలు పాల్గొన్నారు.

తపాలా శాఖ భీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఉప సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు రేణుకుమార్

నవతెలంగాణ-మనోహరాబాద్



18 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాలున్న ప్రతి ఒక్కరు తపాలా శాఖ ఆధ్వర్యంలో కల్పించిన 10 లక్షల బీమా సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పంచమి రేణుకుమార్ సూచించారు. మండలంలోని జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ దత్తత గ్రామం గౌతోజిగూడలో తపాలా శాఖ ఆధ్వర్యంలో రూ.10 లక్షల బీమా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాలా శాఖ ద్వారా రూ.10 లక్షల బీమా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నందిని, మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్, మాజీ వార్డు సభ్యులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

గడిమి చెరువులో ఉపాధి హామీ పనులు ప్రారంభం

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలోని గడిమి చెరువులో సోమవారం గ్రామ ఎంపీటీసీ లహరి కిష్టా రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పూడిక తీసే పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కిష్టారెడ్డి మాట్లాడుతూ 100 రోజుల పని దినాలలో భాగంగా గ్రూపుల వారిగా ఉపాధి హామీ పనులు ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉపాధి హామీ కూలీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నర్సింలు, పిఎసిఎస్ డైరెక్టర్ కృష్ణారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ తిరుమల్, కూలీలు దుర్గయ్య, కన్నాపురం బాగులు గౌడ్, రాజారామ్, ఓంకార్, జనార్ధన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హనుమంతపూర్ గ్రామాభివృద్ధికి సహకారం అందిస్తాం

- ఎమ్మెల్యే సునీత రెడ్డి

నవ తెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని హనుమంతపూర్ గ్రామాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు సోమవారం హనుమంతపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా సమైక్య భవనాన్ని, స్నేహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హనుమంతపూర్ గ్రామ ప్రజలకు మంచినీటిని అందించేందుకు స్నేహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నహీముద్దీన్, మున్సిపల్ కమిషనర్ జైత్ రాం నాయక్, బిఆర్ఎస్ నాయకులు సత్యం గౌడ్, బిక్షపతి, సూరారం నరసింహులు, తొంట వెంకటేష్, బాల్ రెడ్డి, నాగేష్, ఆంజనేయులు గౌడ్, దావూద్, సాగర్, ఆరట్ల విజయకుమార్, మల్లేశం, బాలకృష్ణ, నాగభూషణం, నల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-చిలిపిచేడ్



మండల పరిధిలోని గౌతాపూర్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. 5వ తరగతి విద్యార్థులు స్వయంగా ఉపాధ్యాయులై విద్యార్థులకు బోధన చేశారు. బోధనను ప్రధానోపాధ్యాయులు సర్వన్ నాయక్, ఉపాధ్యాయులు, శ్రీనివాస్, స్వరూప, శోభ్బి, తేజ పర్యవేక్షణ చేశారు. విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలిగా ప్రసన్న, ఎంఈఓగా హరీష్, డిఇఓగా శ్రీజన్ తేజ్, ఉపాధ్యాయులు గా శ్రీగౌతమి, అక్షజ, సావిత్రి, వర్షిణి, లలిత, జానకి, సంజన, గాయత్రీ, విక్రమ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సబ్ జైలును తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి

నవతెలంగాణ-మెదక్ టౌన్



జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలో గల సబ్ జైలును సెక్రటరీ కమ్ సీనియర్ సివిల్ జడ్జి జితేందర్ తనిఖీ చేశారు. జైలులో ఉన్న ఖైదీల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. వంట శాల తనిఖీ చేసి ఆహారం గురించి జైలు పర్యవేక్షణ అధికారితో చర్చించారు. న్యాయ విజ్ఞాన సదస్సులో ముద్దాయిలకు వివిధ అంశాలపైన అనగా లీగల్ ఏడ్ అపాయింట్మెంట్, జైల్ అదాలత్, ప్లీ భార్గనింగ్ చట్టాలపైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రజీమున్నిసా బేగం, రామశర్మ, సిద్దా గౌడ్, సిద్ధిరాములు, సూపరింటెండెంట్ శ్రీనివాస్, జైలు సిబ్బంది, జైలు ఖైదీలు పాల్గొన్నారు.


ఏడుపాయల హుండీ ఆదాయం రూ.49.06 లక్షలు

నవతెలంగాణ-పాపన్నపేట



తెలంగాణాలో ప్రసిద్ధి గాంచిన శ్రీఏడుపాయల వనదుర్గామాత ఆలయ హుండీని సోమవారం గోకుల్ షెడ్‌లో లెక్కించినట్లు ఆలయ చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్, ఆలయ ఈఓ పి.మోహన్ రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 71 రోజుల హుండీ ఆదాయం రూ.49,06,854/-లు వచ్చినట్లు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ శివరాజ్, ఇన్స్‌పెక్టర్ రంగారావు పర్యవేక్షణలో కొనసాగగా, ఈ లెక్కింపు కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా సిరిసిల్లకు చెందిన శ్రీరాజరాజేశ్వరి సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఆరె మోహన్ రావు, ఉప్పరి వెంకటేశం, సాయిలు, పెంటయ్య, శ్రీనివాస్ రావు, యాదాగౌడ్, బాగారెడ్డి, మనోహర్, బి.మాణమ్మ కిషన్, ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, లక్ష్మినారాయణ, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ శర్మ, నరేష్, మహేష్, రమేష్, బలరాం, నర్సింలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. లెక్కింపు సందర్భంగా పాపన్నపేట ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

ఎమ్మెల్యేను కలిసిన జర్నలిస్టులు



నవతెలంగాణ-నిజాంపేట: నిజాంపేట మండలానికి చెందిన జర్నలిస్టులు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావును సోమవా రం కలిశారు. మండల జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించా లని కోరుతూ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని, ఈ ప్రభుత్వం మండల రిపోర్టర్లకు తగిన న్యాయం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇందుకు ఎమ్మెల్యే రోహిత్ రావు సానుకూలంగా స్పందించి వెంటనే ఇండ్ల స్థలాలను ఇప్పించే విధంగా కృషి చేస్తానన్నారు. నవతెలంగాణ రిపోర్టర్ బండారి చంద్రయ్య, ఆంధ్రప్రభ రిపోర్టర్ జీడి చంద్రకాంత్ గౌడ్, పాల్గొన్నారు.

అంగన్వాడీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- సీఐటీయు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా
- వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-మెదక్





అంగన్వాడీ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం అంగన్వాడీ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఏఓ యూనిస్, ఐసీడీఎస్ జిల్లా అధికారి బ్రహ్మాజీలకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మల్లేశం, కార్యదర్శి నర్సమ్మ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బస్వరాజ్‌లు మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులకు డిసెంబర్, జనవరి నెలల వేతనాలను ప్రభుత్వం చెల్లించకపోవడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందించే అంగన్వాడీలకు రెండు నెలల వేతనాలు చెల్లించకపోవడం వలన దుర్భర జీవితాలను గడుపుతున్నారన్నారు. నెలవారీ జీతంపైనే ఆధారపడి జీవించే అంగన్వాడీలకు సమయానికి వేతనాలు చెల్లించపోవడంతో ఆర్థికంగా అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు చెల్లిస్తున్న ప్రభుత్వం ప్రజలతో మమేకమై పనిచేసే అంగన్వాడీలకు సమయానికి వేతనాలు ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలకు వేతనాలు చెల్లించి మెదక్ జిల్లాకు చెల్లించక పోవడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి డిసెంబర్, జనవరి నెల వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు అన్నపూర్ణ, జిల్లా నాయకులు మంజుల, సంతోష, ఫరీద్, జయ, సుజాత, ప్రమీల, స్వప్న, లక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

అమృత్ భారత్ స్టేషన్‌కు మెదక్ రైల్వే స్టేషన్ ఎంపిక శుభపరిణామం

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ- మెదక్



మెదక్ రైల్వే స్టేషన్ అమృత్ భారత్ స్టేషన్‌కు ఎంపిక కావడం శుభ పరిణామమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. అమృత్ భారత్ స్టేషన్ ప్రారంభోత్సవంలో భాగంగా సోమవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వర్చువల్‌గా సోమవారం ప్రారంభించారు. మెదక్ పట్టణంలో ఉన్న రైల్వే స్టేషన్‌లో జరిగిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షిషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ మెదక్ పట్టణంలో ఉన్న రైల్వే స్టేషన్‌కు మౌలిక సదుపాయాల కోసం దాదాపు రూ.16 కోట్లు కేటాయించారన్నారు. ఈ నిధులతో మౌలిక సదుపాయాలు ఆధునీకరించడం వల్ల జిల్లా ప్రజలకు ప్రయోజనం కలుగుతుందన్నారు. మెదక్ రైల్వే స్టేషన్‌లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం వల్ల జిల్లాలో వ్యవసాయం, పారిశ్రామిక, ఉద్యోగ, ఉపాధి, అవకాశాలు పెరుగుతాయన్నారు. మహిళలకు, విద్యార్థులకు, ఉద్యోగులకు, సుదూర ప్రాంతాలకు ప్రయాణించే వారికి లబ్ది చేకూరుతుందన్నారు. వికసిత భారత్ కార్యక్రమంలో వివిధ పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్ర పాల్, బిజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, రైల్వే సీనియర్ డిఈ శ్రీ తేజ, అధికారులు రహమాన్, రాజు, నర్సింహ రావు, వినయ్, మెదక్ స్టేషన్ సూపరింటెండెంట్ రమేష్, స్టేషన్ మాస్టర్ పద్మ రావు, నవనీత్, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వేగంతో పాటు రక్షణ ముఖ్యం

- అందుకే రూ.41వేల కోట్లతో అభివృద్ధి పనులు
- బీజేపి నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్

నవతెలంగాణ-మనోహరాబాద్



రైల్వే శాఖలో భారత ప్రధాని నరేంద్ర మోదీ వచ్చిన తరువాతే అభివృద్ధి చాలా వేగంగా జరుగుతుందని అలాగే సంస్కరణలను తీసుకురావడంతో పాటు సుమారు రూ.41 వేల కోట్లతో అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు బీజేపీ నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్ పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా సోమవారం అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా 554 రైల్వే స్టేషన్‌ల పునరాభివృద్ధికి 1500 రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాస్ బ్రిడ్జిలకు దేశ ప్రధాని నరేంద్రమోదీ రూ.41 వేల కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను స్క్రీన్ ద్వారా లైవ్ కార్యక్రమాన్ని రైల్వే అధికారులు మనోహరాబాద్ స్టేషన్ మాస్టర్ సురేందర్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే శాఖలో అనేక అభివృద్ధి పనులను ప్రధాని నరేంద్రమోదీ ద్వార జరిగాయన్నారు. రైల్ వేగంతో వెల్లడం ఒక్కటే ముఖ్యం కాదని వాటిలో ప్రజలు ప్రయాణీకుల రక్షణ చర్యలు తీసుకోవడం కూడా ముఖ్యమని అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. వేగంగా వెళ్లేటప్పుడు ఒక వేళ ప్రమాదం జరిగితే ఎంతో భారీ మూల్యాన్ని చెల్లించాల్సి వస్తుందన్నారు. ప్రధాని నరేంద్రం మోదీ ఆధ్వర్యంలో 160 కిలో మీటర్ల వేగంతో వందే భారత్ రైల్‌ను తీసుకువచ్చారన్నారు. స్పీడ్ ట్రేయిన్స్‌ను ప్రారంభించే ముందు ఎలాంటి అవరోధాలు లేకుండా ఉండాలనే లక్ష్యంతోనే ప్రధాని మోదీ రూ.41 వేల కోట్లతో అండర్ పాస్ బ్రిడ్జిలను నిర్మిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా భారత ప్రదాని నరేంద్రమోదీ బిగ్ స్క్రీన్‌పై సందేశాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నరేందర్‌చారి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్, ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్, కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, జేఎంజే పాఠశాల విద్యార్థులు నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ

నవతెలంగాణ-మెదక్



ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ సోమవారం పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఫిబ్రవరి 28 నుంచి మార్చి 16 వరకు జరగనున్నట్లు తెలిపారు. ఇందుకోసం జిల్లాలో 30 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జనరల్ విభాగంలో 13,172 విద్యార్థులు, ఒకేషనల్ విభాగంలో 656 విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని హై పవర్ కమిటీతో పాటు జిల్లా పరీక్షల కమిటీ ఈ పరీక్షలను పర్యవేక్షిస్తారని తెలిపారు. పరీక్షలను సజావుగా నిర్వహించడానికి అన్ని పరీక్షా కేంద్రాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి రోజు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. నిమిషం నిబంధన అమలులో ఉంటుందని, విద్యార్థులు 8 గంటల వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పరీక్షలను పర్యవేక్షించడానికి జిల్లా పర్యవేక్షణ కమిటీతో పాటు, ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, నాలుగు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను సంబంధిత వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చన్నారు. పరీక్షలలో ఎలక్ట్రానిక్ చేతి గడియారాలు, మొబైల్ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతి లేదని తెలిపారు. పరీక్షలకు సంబంధించి ఏవైనా సందేహాలుంటే జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయం హెల్ప్‌లైన్ కంట్రోల్ రూమ్ నెంబర్ 9603615652/ 76710333232 సంప్రదించాలని తెలిపారు. ఇంటర్ పరీక్షలలో ఒత్తిడిని ఎదుర్కోవడానికి టెలిమానస్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 14416/ 18009 1441655 కు కాల్ చేసి మానసిక నిపుణుల ద్వారా కౌన్సిలింగ్ పొందవచ్చని తెలిపారు.

ట్యాక్స్ వసూళ్లు చేయకుంటే ఆమరణ నిరాహార దీక్ష చేపడతాం

- యువజన సంఘాల ఐక్య కార్యచరణ సాధన సమితి నాయకుల డిమాండ్
- ప్రజావాణిలో ఫిర్యాదు

నవతెలంగాణ-మెదక్



మెదక్ పట్టణంలోని కోదండ రామాలయం దుకాణాల సముదాయాల పెండింగ్ ట్యాక్స్ ను అధికారులు వసూళ్ల చేయకుంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ దుకాణాల నిరుద్యోగ యువజన సంఘాల ఐక్య కార్యచరణ సాధన సమితి ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణం వద్ద ఆమరణ నిరాహార దీక్ష, నిరవధిక దీక్షలు చేపడతామని హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పలువురు నాయకులు ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు అస్త్రగల్ల బాలరాజ్ మాట్లాడుతూ మెదక్ పట్టణంలోని కోదండ రామాలయంలో గల 23 దుకాణాలతో పాటు ఇండియన్ ఓవర్సిస్ బ్యాంక్ నుంచి ఆలయ కమిటీ నాయకులు ప్రతి నెల లక్షల రూపాయల కిరాయిలు వసూళ్లు చేస్తున్నట్లు తెలిపారు. కాగా 2004 నుంచి 2024 వరకు పదేళ్ల పాటు దుకాణాల ట్యాక్స్ రూ. 15 లక్షలను ఆలయ కమిటీ చెల్లించలేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ట్యాక్స్ చెల్లించాలని పలుమార్లు అధికారులు నోటీసులు ఇచ్చినా ప్రయోజనం చేకూరలేదని, తాజాగా ఇదే నెలలో రెండు సార్లు నోటీసులు ఇచ్చినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. దేవాలయంలో పూర్తిగా అవినీతి జరిగిందని, ఆ దేవాలయం ఆస్తులను ప్రజా క్షేత్రంలో బహిరంగంగా ప్రకటించాలని పేర్కొన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి రూ. 15 లక్షల ట్యాక్స్ ను 24 గంటల్లో వసూళ్లు చేసి మున్సిపల్‌కు ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేవాలయం ముందు ఆమరణ నిరాహార దీక్ష చేపడ్తామని హెచ్చరించారు. ప్రజావాణిలో అర్జీని స్వీకరించిన స్పెషల్ అధికారి జయరాజ్ స్పందిస్తూ ట్యాక్స్‌ను తక్షణమే రికవరీ చేసే విధంగా వెంటనే చర్యలు చేపట్టాలని కమిషనర్ ను ఆదేశించారు. అలాగే దుకాణాల కార్యకపాలపై నిఘా ఉంచాలని, వసూలు వేగవంతం చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా పట్టణంలోని పటేల్ కుంటలో గల మున్సిపల్ కాంప్లెక్స్ 67 దుకాణాలకు రెండోసారి నోటిఫికేషన్ ఇవ్వాలని, బినామీ వ్యాపారవేత్తలపై కఠిన చర్యలు తీసుకొని పూర్తి ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాల్ రాజ్, గోపాల్ నాయక్, ప్రవీణ్, ప్రభాకర్, రవి, సంజీవులు, సురేష్, కృష్ణ తదితరులు ఉన్నారు.

భక్తి శ్రద్ధలతో షబ్ ఎ బరాత్ ప్రత్యేక ప్రార్ధనలు

నవతెలంగాణ-నార్సింగి



ముస్లింలు ఎంతో మహత్తరమైన రాత్రిగా భావించే రాత్రి షబ్ ఎ బరాత్. ఈ రాత్రి ముస్లింలు మసీదుల్లో సామూహికంగా ప్రత్యేక ప్రార్ధనలు చేస్తారు. వచ్చే సంవత్సరం వరకు జరిగే జననాలు, మరణాలు, అందరికీ అంద బోయే భోగాల వివరాలను అల్లాహ్ ఈ రాత్రి దేవదూతలకు అందిస్తారని నమ్మకం. అలాగే మృతి చెందిన వారిలోని పెద్ద సంఖ్యలో పాపులను క్షమించి, వారికి స్వర్గ ప్రాప్తి కలగ చేస్తాడని నమ్ముతారు. అందుకే తమకు తమ ఆత్మీయులకు సకల మానవాళి కి మేలు జరగాలని, పూర్వీకులకు మోక్షం జరిగి స్వర్గ లోక ప్రాప్తి కలగాలని మసీదులలో జాగారం చేసి ప్రార్థిస్తారు. అనంతరం రాత్రి వేళలో ఖబ్రస్తాన్‌కు వెళ్లి మరణించిన వారి స్వర్గ లోక ప్రాప్తి కోసం ప్రార్ధనలు చేస్తారు. మండల పరిధిలోని అన్ని మసీదులను ఆదివారం షబ్ ఎ బరాత్ సందర్భంగా రంగు రంగుల విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పట్టణ కేంద్రంలోని జామియా మస్జీద్‌లో కూడా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా జామియా మస్జీద్ అధ్యక్షుడు ఎండీ చాంద్ ఖురేషి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పేష్ ఇమామ్ మత బోధనలు చేస్తూ సమస్త మానవాళి కోసం ప్రవక్త ముహమ్మద్ జననం జరిగిందన్నారు. దైవం మనుషులలో భేషజం చూపనప్పుడు, మానవులు కూడా చూపకూడదని, అందరూ ఒక్కటై ప్రశాంతంగా జీవితం గడపాలని కోరారు. జీవితం అంతా ముహమ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో పయనించాలన్నారు. ఈ సందర్భంగా మండల వ్యాప్త మసీదుల్లో పెద్ద సంఖ్యలో ముస్లింలు ప్రార్ధనలు చేశారు.

రైల్వే అండర్ పాస్ నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ-వెల్దుర్తి: రైల్వే అండర్ పాస్‌ల నిర్మాణం కోసం సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాసాయిపేట మండలం రామంతపూర్ గ్రామంలో రైల్వే అండర్ పాస్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైల్వే అధికారులకు ప్రజాప్రతినిధులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేంద్ర ప్రభుత్వం రైల్వే స్టేషన్ల స్థితిగతులను మార్చి ఆధునీకరణకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం గురించి వివరించారు. అమృత్ భారత్ స్టేషన్ ప్రయాణికుల అవసరాలకు తగ్గట్టుగా సౌకర్యాల కల్పనకు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 40 స్టేషన్లను ఎంపిక చేయగా ఈ జాబితాలో మెదక్ జిల్లా చోటు చేసుకోవడం గొప్ప విషయమని స్థానిక ప్రజాప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు. మెదక్ జిల్లాలో మాసాయిపేట (వడియారం) చేగుంట మనోరబాద్ అక్కన్నపేట రామయంపేట్ రైల్వే స్టేషన్లు ఉన్నాయన్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకానికి ఎంపిక కావడం గర్వకారణం అన్నారు. రూ 15.29 కోట్లతో రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిలతోపాటు పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ పద్ధతిలో శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి రైల్వే అధికారులు, అదనపు కలెక్టర్, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ

నవతెలంగాణ -నంగునూరు



నంగునూరు మండల కేంద్రంలోని వివేకానంద చౌరస్తాలో సోమవారం కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటు కోసం భూమి పూజా కార్యక్రమాన్ని పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలి సమాజానికి ఆదర్శప్రాయులు, స్వతంత్ర సమర యోధులు, తెలంగాణ ఉద్యమకారులు మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. త్వరలోనే ప్రజా ప్రతినిధులు, పద్మశాలి పెద్దల సమక్షంలో విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సమాజ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
సిద్దిపేట
మంగళవారం | 27 ఫిబ్రవరి 2024 | www.navatelangana.com

మరో రెండు పథకాలు అమలు

నవతెలంగాణ-గజ్వేల్



కాంగ్రెస్ ప్రభుత్వం మరో రెండు పథకాలను ఈ నెల 27న అమలు చేస్తామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గజ్వేల్ మహేష్ అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ నిరుపేదల కల నెరవేర పోతుందన్నారు. గృహ జ్యోతి పథకం 200 యూనిట్ల ఉచిత కరెంటును, రూ.500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేయడం చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ చెప్పిన పథకాలను అమలు చేస్తుందన్నారు.

317 జీవోపై కమిటీ ఏర్పాటు పట్ల హర్షం

నవతెలంగాణ-బెజ్జంకి



317 జీవోపై ప్రభుత్వం ముగ్గురు మంత్రులతో కూడిన కమిటీ ఏర్పాటు చేయడం హర్షణీయమని ఏస్టీయూ జిల్లా ఆర్థిక కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ సోమవారం తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు 317 జీవో గుది బండగా మారిందని ప్రభుత్వం వెంటనే 317 జీవోను రద్దు చేయాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

శ్రీ ధ్యాన నిష్టాశ్రమంలో జ్ఞానయజ్ఞ హెూమం

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని గాగీల్లపూర్ శ్రీ ధ్యాన నిష్టాశ్రమంలో జ్ఞానయజ్ఞ హెూమం సోమవారం నిర్వహించారు. శ్రీ దయానంద స్వామి జయంతి సందర్భంగా ఆశ్రమంలో ప్రత్యేక పూజలు, పారాయణం నిర్వహించారు. ఆశ్రమ భక్తులు, గ్రామస్తులు హజరయ్యారు.

టెన్త్ క్లాస్ విద్యార్థులకు హనుమాన్ టెంట్ హౌస్ చేయూత



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

పరీక్షల సమయంలో విద్యార్థులకు దాతలు ఆదుకుంటే ఉన్నత శిఖరాలు అవరోధిస్తారని హనుమాన్ టెంట్ హౌస్, హనుమాన్ వివోసి నిర్వాహకులు మెతుకు నర్సింలు అన్నారు. సోమవారం ప్రజ్ఞాపూర్ జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ స్కూల్ విద్యార్థులకు ఎగ్జామ్స్‌కు సంబంధించిన పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల ముందు చేయుత అందించేందుకే ప్యాడ్స్, పెన్స్, స్కేల్, పంపిణీ చేశామన్నారు. పరీక్షా ప్యాడ్స్, పెన్స్, స్కేల్స్, పౌచెస్, పెన్సిల్స్, షాప్నర్స్, ఏరేజర్స్, హాల్ టికెట్ కవర్లు బహుకరించామన్నారు. విద్యార్థులు పేరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, ఆటో డ్రైవర్ శ్రీనివాస్, చంద్రం, అక్బర్, ప్రధానోపాధ్యాయురాలు శారద పాల్గొన్నారు.

దాచారం రైతు వేదికలో దొంగల భీభత్సం

నవతెలంగాణ-బెజ్జంకి



మండంలోని దాచారం రైతు వేదికలో దొంగలు భీభత్సం సృష్టించిన ఘటన సోమవారం వేలుగులోకి వచ్చింది. ఏఈఓ రేణుకా శ్రీ వివరాల ప్రకారం... రైతు వేదికలో ఉన్న కార్యాలయ సామాగ్రి చిందరవందరగా పడి ఉండడాన్ని గమనించారు. రైతు వేదిక వెనుక భాగంలో ఉన్న కిటికి అద్దాలు పగలగొట్టి దుండగులు లోపలికి చోరబడ్డారని గ్రహించిన ఏఈఓ సంబంధిత ఏఓకు సమాచారం అందించింది.రైతు వేదికలోకి మైక్ సెట్ అపహరణకు గురైందని గ్రహించిన ఏఈఓ రేణుకా శ్రీ స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసినట్టు తెలిపారు. పోలీసులు ఘటన స్థలాన్ని సందర్శించి దర్యాప్తు చేపడుతారని ఏఈఓ తెలిపారు.

గజ్వేల్‌లో ఘనంగా ముగిసిన క్రీడలు



నవతెలంగాణ- గజ్వేల్

గత రెండు మూడు రోజుల నుండి కన్నుల పండుగగా నేతి చిన్న సంతోష్ ఆధ్వర్యంలో క్రీడలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ముగింపు కార్యక్రమంలో నేతి చిన్న సంతోష్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా మొట్ట మొదటి షార్ట్ క్రికెట్ లీగ్ క్రికెట్ క్రీడాకారులని ఉత్తేజపరిచిందన్నారు. క్రికెట్ టెక్నిక్స్, డ్రైవ్ షాట్స్‌కి ప్రాధాన్యత ఉన్న ఈ షార్ట్ క్రికెట్ లీగ్ ప్రతిభను మెరుగుపరుస్తుందన్నారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు సూర్య ప్రకాష్ (టింకు), బొజ్జ రవి, భరత్, హరిచంద్ర ప్రసాద్, స్వామికు ఆదర్శంగా ఉంటూ క్రీడలను, క్రీడాకారులను ఆదరిస్తున్న మన్నారు. ఈవెంట్ మేనేజ్మెంట్‌లో సత్తా చాటుతున్న సూర్య టీమ్ క్రికెట్ అభిమానులను ఉతతేజపరిచే ఏర్పాట్లు చేస్తానన్నారు. తల్వార్ బాయ్స్ విన్నర్ టీమ్‌కి రూ.40 వేలు, స్పోర్ట్స్ రన్నర్ టీమ్‌కు రూ.20 వేలు బహుమతులుగా అందజేశారు.

ఇంటిగ్రేటెడ్ హాస్టల్ భవనం ఎస్సి హాస్టల్ విద్యార్థులకు అప్పగించాలి

- ప్రజావాణిలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల పట్టణంలో ఉన్న ఎస్సీ ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌ను ఎస్సీ విద్యార్థులకే అప్పగించాలని వేరే మండలాల్లో ఉన్న విద్యార్థులకు హాస్టల్‌ను అప్పగించాలని చూస్తే ఉద్యమాన్ని చేపడుతామని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ తెలిపారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో ఏఓ రెహమాన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ఉన్నప్పుడు ఇంటిగ్రేటెడ్ హాస్టల్ మంజూరు అయ్యిందన్నారు. అందులో సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలను కొనసాగించారన్నారు. ఈ మధ్యన డిగ్రీ కళాశాల సిద్దిపేటకు వెళ్లిన తర్వాత కూడా ఎస్సి హాస్టల్ విద్యార్థులకు హాస్టల్ భవనాన్ని కేటాయించకుండా వేరే మండలంలోని విద్యార్థులకు హాస్టల్‌ను అప్పగించాలని చూడడం సరియైనది కాదన్నారు. స్థానికంగా ఉన్న విద్యార్థులకు హాస్టల్‌ను కేటాయించి పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌గా అఫ్‌గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థులను ఐక్యం చేసి పోరాటాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు తాడూరి భరత్, సమీర్, మధు, అర్జున్ పాల్గొన్నారు.

గాడిపల్లి ఆరోగ్యంపై ఆరా తీసిన ఈటెల



నవతెలంగాణ- గజ్వేల్

మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్‌కు బైపాస్ సర్జరీ కావడంతో బీజేపీ మాజీ మంత్రి ఈటల రాజేందర్ సోమవారం ఫోను ద్వారా గాడిపల్లి భాస్కర్ ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. భాస్కర్ తనయుడు గాడి పల్లి అనుఫ్‌తో మాట్లాడుతూ ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచుకోవాలని సూచించారు.

బస్సుల్లేక విద్యార్థుల అవస్థలు

- ఇంటికే పరిమితమవుతున్న వైనం



నవతెలంగాణ-నంగునూరు

పాఠశాలలకు, కళాశాలలకు వెళ్ళే విద్యార్థులకు బస్సులు లేక అవస్థలు పడుతున్నారు. ఈ నెల 18 నుంచి నంగునూరు మండలానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో కొందరు విద్యార్థులు నడిచి వెళుతూ అవస్థలు పడుతున్నారు. మరికొంత మంది ప్రైవేట్ వాహనాల్లో వెళ్తున్నారు. మేడారం జాతర పేరిట నంగునూరు మండలానికి బస్సు సర్వీసులు రద్దు చేశారు. జాతర పూర్తి అచొపి బస్సుల్ని పునరుద్ధరణ చేయక పోవడంతో వారం రోజుల నుంచి ఇంటికే పరిమితం అవుసన్నట్టు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. కళాశాలలకు వెళ్ళే విద్యార్థులు బస్ పాస్‌లు ఉన్నప్పటికీ బస్సుల్లేకపోవడంతో ప్రైవేట్ వాహనాల్లో డబ్బులు చెల్లించి వెళ్తున్నారు. విద్యార్థులకు రవాణా సౌకర్యాలు కల్పించాల్సిన ఆర్టీసీ అధికారులు పట్టించుకోవట్లేదు. పది, ఇంటర్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఊదర కొడుతున్న ఇక్కడి ప్రజాప్రతినిధులు, అధికారులు కనీసం వారం రోజుల నుంచి మండలానికి బస్సు సౌకర్యం లేకపోయినా ఎవరూ మాట్లడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పరీక్షలు దగ్గర పడుతుండటంతో ప్రత్యేక తరగతులకు కూడా హాజరు కావడం లేదని విద్యార్థులు చెబుతున్నారు. ప్రయాణికులకు, విద్యార్థులకు మెరుగైన సేవలు కల్పి స్తూన్నామనే హామీ కళగానే మిగులుతోంది. ఈ విషయం పై ఆర్టీసీ సీఐ వివరణ కోరగా జాతరకు వెళ్లే బస్సులు పూర్తిగా రాలేవని చెప్పారు. ఒక రోజు రెస్ట్ ఇచ్చామని రాగానే పునరుద్ధరణ చేస్తామని తెలిపారు

గజ్వేల్ సమస్యలపై సీఎంకు నివేదిక అందజేస్తా:ఈటల రాజేందర్

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ సమస్యలను పరిష్కరించాలని సీఎం రేవంత్‌రెడ్డికి నివేదిక అందజేస్తానని, రాష్ట్రంలో పది పార్లమెంట్ స్థానాలు గెలుచుకుంటామని మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం స్థానిక గజ్వేల్ పీఎస్ఆర్ గార్డెన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అనేక నిధులు మంజూరు చేసిందన్నారు. మెదక్, జహీరాబాద్, చేవెళ్ల, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో విజయ సంకల్ప యాత్రలను చేట్టినట్లు తెలిపారు. మల్లన్న సాగర్ నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను నివేదిక ఏర్పాటు చేసి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోనున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఎన్నికల ముందు తిరిగి భూమి ఇస్తామని హామీ ఇవ్వడంతోనే రైతులు కాంగ్రెస్‌కు ఓట్లు వేశారని ఆయన గుర్తు చేశారు. భూములు నోట్ రెడీ చేసిన భూములు తీసుకుంటే కొనుగోలు చేసి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రాజెక్టులు, కాలువలు, రైల్వే లైన్ కోసం తీసుకున్న భూములకు నిర్వాసితులకు రావాల్సిన పూర్తి స్థాయిలో బెనిఫిట్స్ వచ్చేలా కృషి చేస్తానన్నారు. అప్పటి ప్రభుత్వం పేదల ఉసురు తగిలి పోయిందని ఆయన అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం మాత్రమే ఇప్పటి వరకు అమలైందని, దానివల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.

అభివృద్ధి ప్రదాత మంత్రి “పొన్నం

నవతెలంగాణ-అక్కన్నపేట



మండలంలోని జనగామ, అంతకపేట, చౌటపల్లి గ్రామాలలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అక్కన్నపేట మండల అభివృద్ధి కోసం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అడిగిన వెంటనే నిధులు మంజూరు చేశారని ఆనందం వ్యక్తం చేశారు. పొన్నం అభివృద్ధి ప్రదాత అని కొనియాడారు. కాంగ్రెస్ అంటే మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని, మండలానికి కోటి రూపాయలు నిధులు మంజూరు చేసినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డీఈ శ్రీనివాస్ రెడ్డి, ఏఈ స్నేహ, వర్క్ ఇన్స్ స్పెక్టర్ రాజ్ కుమార్, కార్యదర్శులు వెంకటేశ్వర్, బోడ రాజు, జమున, హుస్నాబాద్ సింగల్ విండో వైస్ ఛైర్మెన్ ఎగ్గిడి ఐలయ్య, అంతకపేట, జనగాం ఎంపిటిసిలు కంది రజితశ్రీనివాస్, ఒద్దిరాల రవి, అంతకపేట, జనగాం గ్రామశాఖ అధ్యక్షులు కాశబోయిన రవి, వల్లపు పర్శరాములు, బైతి బీరయ్య, బండి శ్రీను, పత్తిపాక త్రిమూర్తి, పులికశి రమేష్, కుక్కల సంపత్, ఆవుల వెంకట్రాజం, మంద రఘు, సాలెంద్రా రాజు, మేడబోయిన శ్రీనివాస్, రవి పాల్గొన్నారు.

రైస్ మిల్లును తొలగించాలి

నవతెలంగాణ- కొండపాక



గ్రామం నడిబొడ్డులో ఉన్న రైస్ మిల్లును తొలగించాలని ప్రజావాణిలో గ్రామస్థులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. కొండపాక మండల పరిధిలోని బందారం గ్రామంలో నడిబొడ్డున గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న రైస్ మిల్లు వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పిర్యాదులో పేర్కొన్నారు. ఇటీవల రైస్ మిల్లును మరింత అభివృద్ధి చేయడ తో దాని నుండి వెలువడే దుమ్ము ధూళి ఇండ్లలో పడి ప్రాణాంతక వ్యాధులతో పాటు ఉబ్బసం వంటి వ్యాధులకు గురైతునట్లు తెలిపారు . రైస్ మిల్ నుండి వచ్చే కాలుష్యంతో నివసించడానికి వీలు లేక ఇండ్లను ఖాళీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని విన్నవించామన్నారు . అనేక సార్లు ప్రజావాణిలో వినతి పత్రం అందజేసినా అధికారులు స్పందించలేదన్నారు. ఈ కార్యక్రమంలో బందారం గ్రామస్తులు మల్లారెడ్డి, కరుణాకర్ రెడ్డి, మల్లేశ , మాజీ ఉప సర్పంచ్ వెంకట్, పలువురు పాల్గొన్నారు.

స్మశాన గోరీలను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సిద్దిపేట



పూర్వీకుల గోరీలను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ మాల సదర్ సంఘం అధ్యక్షుడు ఎర్ర పురుషోత్తం ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అంబేద్కర్ మాల సదర్ సంఘం నాయకులు జగన్, పురుషోత్తం మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిని పరిరక్షిస్తున్నాని మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు తప్పుడు మాటలు చెప్పాడన్నారు. సర్వే నెంబర్ 1551 లో గల భూమి ఎస్సీ మాల కులస్తుల గోరీల స్థలం కాదని ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు. లేని ఎడల బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట అభివృద్ధిలో తమ కుల సంఘం పాత్ర ఎంతో ఉందని, పట్టణంలోని పలు ప్రభుత్వ భవనాలకు తమ కులానికి చెందిన స్థలాన్ని ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. సిద్దిపేట అభివృద్ధికి ఒక గజం స్థలం ఇచ్చారా ఇస్తే బహిర్గతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు సాకి ఆశయ్య, గ్యాదరి రాజారాం, రవి, బాలమల్లు, బుర్క బాల్ నర్సు, పిట్టల చంద్రయ్య, దువ్వల రాములు, చెట్లపల్లి పర్షయ్య, గ్యాదరీ కనకమల్లయ్య, ఉషయ్య, నర్సింలు, ప్రవీణ్, మల్లేశం, రాకేష్, రజనీకాంత్ పాల్గొన్నారు.

ఉద్యాన పంటల సాగులో మల్చింగ్ ఎంతో లాభం

నవతెలంగాణ-మర్కుక్



ఉద్యాన పంటల సాగులో మల్చింగ్ ఎంతో లాభదాయకమని, పంటలో కలుపు నివారణకు ఎంతో దోహద పడుతుందని ఉద్యానవన శాఖ అధికారి సౌమ్య సూచించారు. సోమవారం మండల పరిధిలోని పాతూరు గ్రామంలో కూరగాయల పందిరిలో మల్చింగ్ వేసి బీర, కాకర పంటలను సాగుచేస్తున్న రైతు షాదుల్లా, కనకయ్య కూరగాయల పంటలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులకు పలు సలహాలు, చూచనలు చేశారు. అనంతరం అమె మాట్లాడుతూ రైతులు సాగు చేసిన మొక్కల చుట్టు ప్లాస్టిక్ మల్చింగ్ వేయలన్నారు. దీంతో సమగ్ర కలుపు నివారణ చేయొచ్చాన్నారు. సూర్యరశ్మిని నేరుగా కలుపు మొక్కలకు సోకకుండా చేయడం వల్ల కిరణజన్య సంయోగ క్రియ జరగక సుమారు 85 శాతం వరకు కలుపు నివారణవుతుందన్నారు. మొక్క చుట్టూ భూమిలో ఉండే తేమను ఆవిరి కాకుండా నివారించడం వల్ల వివిధ కాల పరిమితులు గల పంటలకు 30-40 శాతం వరకు నీరు ఆదా అవుతుందన్నారు. బిందు సేద్య పద్ధతిలో కలిపి వాడితే అదనంగా 20 శాతం నీరు ఆదా అవుతుందన్నారు.

సమస్యల పరిష్కారానికి చక్కని వేదిక ప్రజావాణి

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్ : పప్రజా సమస్యల పరిష్కారానికి చక్కని వేదిక ప్రజావాణి కార్యక్రమమని జిల్లా రెవెన్యూ అధికారి నాగ రాజమ్మ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగ రాజమ్మ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ సమస్యలు పట్టుకుని ఎంతో నమ్మకంతో కార్యాలయంకు వచ్చిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే విధంగా పని



చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. భూ సంబంధిత, రెండు పడక గదుల ఇళ్ళు, ఆసరా పింఛన్లు ఇతరత్రా మొత్తం కలిపి 45 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఓ అబ్దుల్ రహమాన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మరో రెండు పథకాలకు శ్రీకారం:అత్తు ఇమామ్



నవలంగాణ-సిద్దిపేట

మంగళవారం మరో రెండు సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండు పథకాలను అమలు చేశామన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీని పది లక్షలకు పెంచినట్లు తెలిపారు. గృహలక్ష్మి పేరిట 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకు గ్యాస్ సిలిండర్‌ను అందించనున్నామన్నారు. అధికారం కోల్పోయి మతి భ్రమించి బీఆర్ఎస్ నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ స్టేట్ కో-ఆర్డినేటర్ దాసరి రాజు, యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్, ఎన్ఎస్‌యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రశాద నాజ్జా, ప్రభాస్ పాల్గొన్నారు.

యోగ ఫిట్ నెస్ వల్ల ఆరోగ్యం



నవతెలంగాణ- గజ్వేల్

మున్సిపాలిటీ పరిధిలోని అయ్యప్ప దేవాలయంలో సత్య సాయి ధ్యాన మండలి వ్యవస్థాపకులు పూజ్యశ్రీ బిక్షమయ్య గురూజీ సోమవారం యోగా వల్ల లాభాలను వివరించారు. జబ్బులు ఎందుకు వస్తున్నాయి, స్థూల, సూక్ష్మ శరీరాల గురించి, ధ్యానం ఎప్పుడు చెయ్యాలో వివరించారు. ఉదయం 9 గంటల నుంచి ఒంటి గంట వరకు మహిళల వ్యక్తిత్వ వికాసం పైన క్లాసు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మధునాల శ్రీనివాస్ గురూజీ, ఇస్మాయిల్ గురూజీ, సీనియర్ ధ్యానులు రాధాకృష్ణ, సూర్య సూర్యారావు, చంద్రారెడ్డి, పండరి, విజయలక్ష్మి, వినోద సునీత పాల్గొన్నారు.

రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు



నవతెలంగాణ -నంగునూరు

ఈ నెల 28 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయని నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కిషన్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులు 168 మంది, సెకండియర్ 145 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని చెప్పారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థులు 68 మంది, అక్కెన పల్లి మోడల్ స్కూల్ నుండి 84 మంది విద్యార్థులు, కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయం నర్మెట నుండి 16 మంది విధ్యార్థులు మొత్తం 168 మంది. ద్వితీయ సంవత్సరం ప్రభుత్వ జూనియర్ కళాశాల నంగునూరు 70 మంది, అక్కెన పల్లి మోడల్ స్కూల్ నుండి 75 మంది విద్యార్థులు మొత్తం 145 విద్యార్థులు పరిక్షలకు హజరు అవుతారని తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 8 గంటలకు చేరుకోవాలని సూచించారు.

అంగన్వాడీ పిల్లలకు ప్లేట్ల పంపిణీ



నవతెలంగాణ-అక్కన్నపేట

మండలం చౌటపల్లి గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లలో మాజీ సర్పంచ్ గద్దల రమేష్ ఆధ్వర్యంలో సోమవారం పిల్లలకు ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూపల్లి రామచంద్రరావు చారిటబుల్ ట్రస్టు అందించిన ప్లేట్లు, గ్లాసులను పిల్లలకు అందించామన్నారు. సహకరించిన సందీప్‌రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, పిల్లలు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలి



నవతెలంగాణ- కొండపాక

డబల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలని కొండపాక గ్రామానికి చెందిన జంజీరపు బిక్షపతి ప్రజావాణిలో సోమవారం దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 సంవత్సరాల నుంచి అద్దె ఇంట్లో ఉంటున్నానని, తనకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేవన్నారు. నాయకులు, అధికారులకు విన్నవించినప్పటికీ ఇళ్లు ఇవ్వలేదన్నారు. కొండపాకలో డబుల్ బెడ్ రూమ్ నిర్మించి కొంత మందికి కేటాయించారన్నారు. అందులో కేటాయించిన వాళ్లు నివాసం ఉండకుండా అద్దెకు ఇస్తున్నారని పేర్కొన్నారు.

ప్రెస్ అకాడమీ చైర్మన్ నియామకం పట్ల హర్షం

దాడుల వ్యతిరేక కమిటీ సభ్యులు మిన్పూర్ శ్రీనివాస్





నవతెలంగాణ-పాపన్నపేట

టీయూడబ్ల్యూజేయూ (ఐజేయూ) జాతీయ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ సభ్యులుగా శ్రీనివాస్ రెడ్డిని నియమించడం పట్ల రాష్ట్ర దాడుల వ్యతిరేక కమిటీ సభ్యులు మిన్పూర్ శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు పుర్ర సుమన్, జిల్లా ఉపాధ్యక్షులు బి.మోహన్ రాజ్‌లు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అకాడమీ చైర్మన్‌గా నియామకం చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. మండల స్థాయి జర్నలిస్టుల కష్ట సుఖాలు తెలిసిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన హాయంలో రాష్ట్రంలోని జర్నలిస్టులకు సమ న్యాయం జరుగుతుందని వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో .ప్రెస్‌క్లబ్ మాజీ గౌరవ అధ్యక్షులు కల్లేటి సంగమేశ్వర్, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నవాత్ బాలకిషన్, మాజీ జిల్లా కార్యదర్శి శివ చరణ్ సింగ్,పి.శ్రీనివాస్, కార్యదర్శి అంతు నర్సింలు, సీనియర్ జర్నలిస్టులు బి.నాగరాజ్, ఏ.భాస్కర్, దుర్గాప్రసాద్, జగదీష్,శ్యామ్ సుందర్ పంతులు, సత్యనారాయణ, సాయి వికాస్, మల్లేశం, అంతు శ్రీనివాస్, బాల్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

5

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 27 ఫిబ్రవరి 2024 | www.navatelangana.com

ప్రజా సేవకు ప్రశంసాపత్రం



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని తోటపల్లి గ్రామ సర్పంచ్‌గా విశిష్ట సేవలందించిన బోయినిపల్లి నర్సింగరావుకు క్లబ్ బీవండీ సౌత్ సంస్థ అధ్వర్యంలో ప్రశంసాపత్రం అందజేశారు. సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందజేశారు.బోయినిపల్లి నర్సింగరావు గ్రామానికి చేసిన సేవలను గుర్తించి గౌరవప్రదంగా ప్రశంసాపత్రం అందజేశామని సంస్థ అధ్యక్షుడు వెంకటేశ్ తెలిపారు. వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

రజక సంఘం మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్



నవతెలంగాణ-కోహెడ

రజక సంఘం మండల అధ్యక్షుడిగా నంగునూరి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య మాట్లాడుతూ రానున్న రోజులలో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షుడు భీంరెడ్డి తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చింతకింద శంకర్, ఉపాధ్యక్షుడు గూడ స్వామి, ప్రధాన కార్యదర్శి మంద దయాకర్, బోయిని అశోక్, పోలు శ్రీనివాస్, మల్యాల శ్రీనివాస్, పద్మారెడ్డి, తూటి రాజిరెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి అంకుష్, బైరీ సుధాకర్, బందెల బాలకిషన్, ముంజ శ్రీనివాస్, బట్టు పద్మారెడ్డి, చెప్యాల రవి, జాప రాజిరెడ్డి, జనార్దన్ చారి, నారాయణరెడ్డి, గుడిపాటి లింగారెడ్డి, వట్టిపెల్లి లింగారెడ్డి, చాడ రాజిరెడ్డి, ముంజ శ్రీనివాస్, ముంజ ప్రకాష్, రాచూరి పరమేష్, వాసాల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-తొగుట

చందాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. యంఈఓ గా మనోజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా అనూష, ఉపాధ్యాయులుగా అభిలాష్, అవినాష్, అయాన్, సిద్ధార్థ్, సాయితేజ, అజయ్, దీక్ష, అవంతిక విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గరిపల్లి సిద్దేశ్వర్, మిగితా ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో డీఏఓ ఆకస్మిక తనిఖీలు

అనుమతి పత్రాల్లోలేని ఉత్పత్తుల అమ్మకాల నిలిపివేత



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంతో పాటు రేగులపల్లి, గుండారం గ్రామాల్లోని ఎరువుల, విత్తనాల దుకాణాలను సోమవారం డీఏఓ కొరపాటి శివ ప్రసాద్ క్షేత్ర స్థాయిలో సందర్శించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎరువుల దుకాణాల అనుమతుల పత్రాలు, నిల్వ ఉన్న ఎరువులు, విత్తనాలు, నిల్వ ఉత్పత్తుల వివరాల రికార్డులను పరిశీలించారు. ఎరువుల దుకాణాల యాజమానులు జిల్లా వ్యవసాయ శాఖ నిబంధనల ఉల్లంఘించి రికార్డులు నమోదు చేయడంతో డీఏఓ అగ్రహం వ్యక్తం చేశారు. అనుమతి పత్రాల్లో జతపరచని ఉత్పత్తుల అమ్మకాలను నిలిపివేయాలని అదేశాలు జారీ చేశారు. తనిఖీల్లో ఏఓ సంతోష్ కుమార్, ఆత్మ అధికారి సాయిచరణ్, ఏఈఓ సాయి శంకర్ పాల్గొన్నారు.

వాణిజ్య శాస్త్రంలో రెండు రోజుల జాతీయ స్థాయి కార్యశాల



నవ తెలంగాణ-సిద్దిపేట

మార్చి 22, 23 తేదీలలో రెండు రోజుల జాతీయ స్థాయి కార్యశాల నిర్వహిస్తున్నట్లు కార్యశాల నిర్వాహకులు గుగులోత్ రాజు నాయక్ , వాణిజ్య శాస్త్ర విభాగదిపతి గోపాల సుదర్శనంలు తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆటానమస్)లో వాణిజ్య శాస్త్ర, మేనేజ్‌మెంట్ విభాగం వారి ఆధ్వర్యంలో రీసెర్చ్ మెథడాలజీ, అవెన్యూస్ ఫర్ ఫండింగ్ అనే అంశంపై రెండు రెండు రోజుల కార్యాశాల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం కళాశాలలో కార్యశాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్ మాట్లాడుతూ పరిశోదనలపై ఆసక్తి ఉన్న విద్యార్థులు, అధ్యాపకులకు ఈ కార్యశాల ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యశాలకు హాజరు కావలిసిన వారు కళాశాల లో నేరుగాగాని లేదా 77805 56841 నంబర్‌కుగాని ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించారు.

ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఇన్చార్జి వ్యవసాయ అధికారి



నవతెలంగాణ-నిజాంపేట

మండలంలోని పలు ఎరువుల దుకాణాలను ఇన్చార్జి వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజ్ నారాయణ మాట్లాడుతూ లైసెన్స్ కలిగిన డీలర్లు అందరూ తప్పనిసరిగా ఎరువుల చట్టం ప్రకారం స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు సరి చేసుకోవాలని సూచించారు. స్టాకు వివరాలను వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలని ఎలాంటి ఎరువుల కొరత రాకుండా రైతులకు కావలసిన ఎరువులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎరువులను ఈపాస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని, రైతుల దగ్గర నుంచి ఆధార్ వివరాలను తీసుకొని ఎప్పటికప్పుడు ఈ పివోస్ మిషన్‌లో ఎరువుల నిల్వలను సరిచూసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా పురుగుమందుల వ్యాపారం చేసే డీలర్లందరూ తప్పనిసరిగా ఓఎల్ఎంఎస్ విధానంలో ఆన్లైన్ చేయించుకోవాలన్నారు.

పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



నవతెలంగాణ-మర్కుక్

పాములపర్తిలో నిర్మిస్తున్న అదనపు తరగతి గది నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని టిఎస్ఈడబ్ల్యూఎస్డిఎస్ ఏఈ రాజేష్ రెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని పాములపర్తి గ్రామంలో ఈజీఎస్ రూ.12 లక్షలతో నిర్మిస్తున్న అదనపు తరగతి గది నిర్మాణ పనులను తాజా మాజీ సర్పంచ్ పాములపర్తి తిర్మల్ రెడ్డితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారంలోగా పనులు పూర్తి అవుతాయని సదరు కాంట్రాక్టు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాద్యక్షులు తాండ కనకయ్యగౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులున్నారు

ఎస్ఐని కలసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-మర్కుక్ : మర్కుక్ నూతన ఎస్ఐగా చల్ల మధుకర్ రెడ్డి ఇటీవల బాధ్యతలు చేపట్టారు. సోమవారం మండల పరిధిలోని ఎర్రవల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మొండి బిక్షపతి, బీఆర్ఎస్ ఎర్రవల్లి గ్రామాధ్యక్షులు వెంకట్ రెడ్డిలు ఎస్ఐ మధుకర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి, శాలువాతో సన్మానించారు.

28న సిద్దిపేట కోర్టులో ఉచిత వైద్య శిబిరం



నవ తెలంగాణ- సిద్దిపేట

సిద్దిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లోహిత్ సాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో సిద్దిపేట కోర్టు ప్రాంగణంలో ఈ నెల 28న ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు లయన్స్ క్లబ్ చైర్మన్ లగిశెట్టి నర్సింహులు తెలిపారు. వైద్యశిబిరానికి సంబంధించిన కరపత్రాలను సోమవారం కోర్టులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి టి.రఘురాం పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. బిపి, షుగర్, అస్తమా, టుడికో స్కానింగ్, ఈసీ న్యూరాలజిస్ట్, యూరాలజిస్ట్ , అన్ని రుగ్మతలకు ఉచితంగానే చెక్ అప్ చేసి, ఉచితంగానే మందుల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రవీందర్ రెడ్డి, కనకయ్య, జనార్దన్ రెడ్డి, రఘునందన్ రెడ్డి, శ్రీనివాస్, మార్కెటింగ్ మేనేజర్ చంద్రశేఖర్, రమేష్, స్వామి, సిద్దులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడి ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు



నవతెలంగాణ-బెజ్జంకి

రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టులాంటిదని బీఆర్ఎస్ మండల యువజన నాయకుడు బండిపెల్లి సతీశ్ అన్నారు. ప్రజలకు ప్రభుత్వాలకు వారధులుగా నిలిచే జర్నలిస్టులపై దాడులు చేసిన వారిని ప్రభుత్వం గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని సతీశ్ డిమాండ్ చేశారు.

మాజీ సర్పంచ్‌కు మాతృ వియోగం



నవతెలంగాణ-తొగుట : మండలంలోని గోవర్ధనగిరి తాజా మాజీ సర్పంచ్ తోయేటి ఎల్లం మాతృమూర్తి తోయేటి రోశమ్మ (90) అనారోగ్యంతో బాధపడుతూ సిద్దిపేట ఆసు పత్రిలో సోమవారం మృతి చెందారు. రోశమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని బీఆర్ఎస్ నాయకులు, వివిధ పార్టీల నాయకులు తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

ఇసుక రవాణాను యధావిధిగా కొనసాగించాలి

- పెద్ద వాగు పరి రక్షణ కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో



నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని ఆకునూరు గ్రామానికి ఇసుక రవాణను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఆకునూరు పెద్ద వాగు పరి రక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలోని రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సమీర్ అహ్మద్‌ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం గ్రామ ఎంపీటీసీ సుంకరి శ్రీధర్ గౌడ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ పెద్ద వాగులో ఇసుకను గ్రామ ప్రజల అవసరాల కోసం పూర్వ కాలం నుండి ఇంటి నిర్మాణం, దేవాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర అవసరాల కోసం ఎప్పటి నుంచో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వినియోగించుకుంటున్నామన్నారు. ఇటీవల అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నారన్న కారణంగా ఓ ట్రాక్టర్‌ను టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకొని కేసులు పెట్టి ఇసుక రవాణాను నిలిపి వేయడంతో గ్రామంలో చేపడుతున్న ఇళ్లు, దేవాలయాల నిర్మాణాలు పూర్తిగా నిలిచిపోయి ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. తమ గ్రామ వాగు ఇసుక తమకు చెందకుండా అధికా రులు షరతులు విధించి ఇబ్బందులకు గురి చేయడం సరి కాదన్నారు. ఇప్పటికైనా గ్రామస్తుల ఇబ్బందులను దష్టిలో పెట్టుకుని ఉన్నతాధికారులు స్పందించి గ్రామానికి ఇసుక రవాణా యధావిధిగా కొనసాగించే విధంగా అధికారులు అనుమతి ఇవ్వాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. లేని పక్షంలో కలెక్టరేట్ ముట్టడి స్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరిరక్షణ కమిటీ నాయకులు బోయిని బాలయ్య, పుల్లని వేణు, అందె నాని, బాబు, కడారి నరేష్, కన్నబోయిన శ్రీనివాస్, కోయినేని నర్సయ్య, ఎర్ర అశోక్, కడారి పరశురాములు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

- పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ నాయక్



నవతెలంగాణ -నంగునూరు

పోలియో నివారణ కోసం మార్చి మూడు నుంచి చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మలేరియా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ నాయక్ అన్నారు. సోమవారం నంగునూరులో పల్స్ పోలియోపై ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండలంలో ఐదు సంవత్సరాల లోపు 3256 మంది చిన్నారులను గుర్తించినట్లు తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డను మొదలుకొని ఐదు సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు అందించేందుకు నాలుగు రూట్లుగా విభజించి 31 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని నివాస ప్రాంతాల్లోని పిల్లలకు పోలియో చుక్కలు అందేలా 150 మంది సిబ్బంది, వాలంటీర్లను నియమించినట్టు తెలిపారు. మూడు రోజులపాటుపల్స్ పోలియో కార్యక్రమం ఉంటుందన్నారు. మొదటి రోజు పోలియో కేంద్రాల వద్దనే చిన్నారులు అందరికి చుక్కలు అందేలా చూడాలన్నారు. ఇద్దరు వైద్య అధికారులు, నలుగురు సూపర్వైజర్ల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. మాజీ ప్రజాప్రతినిధులు, క్షేత్రస్థాయి అధికారులు కార్యక్రమానికి సహకరించి విజయవంతం చేయాలని కోరారు. మండలంలోని రాజగోపాలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్లకు పల్స్ పోలియోపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్, ఎంఈఓ దేశి రెడ్డి, తహసిల్దార్, వైద్యాధికారులు డాక్టర్ అంజలి రెడ్డి, ఎంఎల్ హెచ్ పి శివకేశవరెడ్డి, సూపర్‌వైజర్ స్వామి పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

- రూ.4 లక్షల ఆస్తి నష్టం



నవతెలంగాణ-దుబ్బాక

కరెంట్ షార్ట్ సర్క్యూట్ అయ్యి ఇల్లు దగ్ధమైన ఘటన దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 15 వార్డులో సోమవారం జరిగింది. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ), ఫైర్ స్టేషన్ ఆఫీసర్ కే.స్వామి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 15వ వార్డుకు చెందిన గాజుల నరేష్ సిద్దిపేటలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. సోమవారం ఉదయం 11:43 గంటల సమయంలో నరేష్ దంపతులు పూజలు నిర్వహించేందుకు దగ్గరలోని దేవాలయానికి వెళ్లారు. ఇంట్లోంచి పొగలు వస్తుండడం గమనించిన స్థానికులు నరేష్‌కు ఫోన్ చేసి చెప్పారు. వెంటనే ఇంటికి చేరుకున్న నరేష్ దంపతులు అగ్ని ప్రమాదం పట్ల పోలీసు, అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. ఫైర్ స్టేషన్ ఆఫీసర్ స్వామి నేతృత్వంలోని లీడింగ్ ఫైర్‌మెన్ ఎస్.రాజేష్, ఫైర్‌మెన్‌లు , వినోద్, సీహెచ్ నవీన్‌లు గంటకు పైగా శ్రమించి మంటలను ఆర్పివేశారు. ఘటనలో ఇంట్లోని రెండు గదులు, అందులోని విలువైన వస్తువులు, నగదు, బంగారం, ధ్రువపత్రాలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. రూ.4 లక్షల ఆస్తి నష్టం సంభవించినట్లు ఆర్ఐ నరసింహారెడ్డి,ఫైర్ స్టేషన్ ఆఫీసర్ స్వామి వెల్లడించారు. కాగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తోనే ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేశామన్నారు. ఘటన స్థలాన్ని వార్డు కౌన్సిలర్ పల్లి మీనా రామస్వామి గౌడ్, దుబ్బాక ఎస్ఐ వీ.గంగరాజు పరిశీలించారు.

ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఎందుకు అమలు చేయడం లేదు?

కాంగ్రెస్ బిచ్చమేసినట్లు రెండు హామీలు మాత్రమే ఇచ్చారు

అయోధ్యలో రామ మందిరం కట్టడం తప్పా?



నవతెలంగాణ-కోహెడ

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి బిచ్చమేసినట్లు ప్రజలకు రెండు హామీలు మాత్రమే ఇచ్చారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ప్రజాహిత యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. మోదీని ప్రధాని చేయకపోతే రామ మందిరం బాబ్రీ మసీదుగా మారే ప్రమాదముందన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి కేటీఆర్‌లకు కండ కావరం ఎక్కువైందని, 24 గంటలు తనను తిట్టడమే వాళ్ల పనిగా పెట్టుకున్నారన్నారు. ప్రజలకు ఏం చేశారో చెప్పుకోలేని దద్దమ్మలు కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలని ఎద్దేవా చేశారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం తానేం చేశానో చెప్పడానికే యాత్ర చేస్తున్నానన్నారు. కరీంనగర్ నుంచి వరంగల్, కరీంనగర్ నుంచి జగిత్యాల వరకు రోడ్డు విస్తరణకు నిధులు, శాతవాహన వర్సిటీకి 12 బి, ఎస్సారార్ కాలేజీకి అటానమస్ హెూదా తెచ్చానన్నారు. కాంగ్రెస్ పాలనలో పొన్నం ఎంపీగా ఉన్నప్పుడు ఏం చేశారో ప్రజలకు చెప్పాలన్నారు. పీఎం సడక్ యోజన కింద గూండారెడ్డిపల్లి నుంచి ముత్తన్నపల్లి వరకు 3 కోట్ల 74 లక్షలతో బీటీ రోడ్డు, గుండారెడ్డిపల్లి బస్వాపూర్ వరకు రోడ్డు కోసం 3 కోట్లకుపై నిధులిచ్చామన్నారు. గ్రామీణ సడక్ యోజన కింద 7 కోట్లకుపైగా నిధులు, ఎన్ఆర్ఈజీఎస్ కింద ఇటీవల పార్లమెంట్ పరిధిలో రూ. 28 కోట్లు ఖర్చు చేశామని సిద్దిపేట నుండి ఎల్కతుర్తి వరకు జాతీయ రహదారి నిర్మాణం కోసం రూ.578 కోట్లు ఖర్చు చేశామన్నారు. తాను చెప్పిన లెక్కలన్నీ తప్పయితే తనపై కేసు పెట్టొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సీనియర్ నాయకులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గం ప్రతినిధి కళ్యాణ్, మండల పార్టీ అధ్యక్షులు ఖమ్మం వెంకటేశం, పిల్లి నర్సయ్య, గుగ్గిళ్ళ శ్రీనివాస్, కొండబత్తిని సతీష్, బొమ్మగాని శివకుమార్, వెంకటేష్, ఎం. రజినీకాంత్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, పేర్యాల సాగర్‌రావు, ఖమ్మం రమేష్, గాజుల వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో మెరిసిన కేజీబీవీ విద్యార్థినీలు

కరాటే మాస్టర్ కేజీబీవీ కమల



నవతెలంగాణ-వెల్దుర్తి

నర్సాపూర్ నియోజకవర్గంలోని శ్రీనివాస గార్డెన్‌లో కుంగ్‌ఫ్యూ లెజెండ్ మాస్టర్ బూమ్ రెడ్డి జ్ఞాపకార్థం ఆదివారం ఐదవ నేషనల్ లెవెల్ కరాటే టోర్నమెంటు నిర్వహించారు. ఈ టోర్నమెట్‌లో వెల్దుర్తి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు 38 మంది తమ ప్రతిభను కనబర్చి బహుమతులు పొందారని పాఠశాల కరాటే మాస్టర్ కమల తెలిపారు. కరాటే పోటీల్లో 38 మంది పాల్గొని అపజయమే లేకుండా పథకాలు సాధించారన్నారు. అందులో 25 గోల్డ్ ప్రథమ బహుమతులు ఎనిమిది వెండి ద్వితీయ బహుమతులు ఐదు తృతీయ బహుమతులు సాధించారన్నారు. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఫాతిమా బేగం పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రాండ్ మాస్టర్ హరి ప్రసాద్, ప్రజాప్రతినిధులు, అధికారులు విద్యార్థులను, కరాటే మాస్టర్ కమలను అభినందించారు.

ఏసీపీ బాలాజీకి అభినందనలు



నవ తెలంగాణ-రాయపోల్ : గజ్వేల్ ఏసిపిగా బాధ్యతలు స్వీకరించిన బాలాజీని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా సుల్తానా ఉమర్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం దౌల్తాబాద్ ఎస్సైగా ఉద్యోగంలో చేరి అంచలంచలుగా ఎదుగుతూ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్‌గా ఎదగడం సంతోషకరమన్నారు. మునుముందు ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు, సమాజానికి సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీఏ కులాల పరిరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల నర్సింలు, ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు, సూరంపల్లి తలారి నర్సింలు పాల్గొన్నారు.

అక్షరాస్యత వారోత్సవాల పోస్టర్లు విడుదల



నవ తెలంగాణ- సిద్దిపేట కలెక్టరేట్

రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోస్టర్లను జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో సోమవారం విడుదల చేశారు. సిద్దిపేట లీడ్ బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగ రాజమ్మ, జిల్లా అధికారులు పోస్టర్లను విడుదల చేశారు. సేవింగ్స్ మరి పవర్ ఆఫ్ కంపౌండింగ్, బ్యాంకింగ్ అవసరాలు, డిజిటల్ మరియు సైబర్ హైజీన్ అనే అంశాల పట్ల పూర్తి అవగాహణ కల్పించడం జరుగుతుందని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీ సత్యజిత్ తెలిపారు.

ఫార్మా విలేజ్ స్థలాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్



నవతెలంగాణ-వెల్దుర్తి

మాసాయిపేట మండల పరిధిలో హకీం పేట గ్రామ శివారులో గల ఫార్మా విలేజ్ స్థలాన్ని సోమవారం జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆర్డిఒ మాసాయిపేట తహశీల్దార్‌లతో కలిసి పరిశీలించారు. ఎంపీటీసీ కృష్ణారెడ్డి మరి కొంతమంది ప్రజాప్రతినిధులు ఫార్మసిటికల్ ఈ పరిసరాల్లో స్థాపించవద్దని అధికారులకు తెలియజేశారు. ఒకవైపు హల్దీ డ్యాం మరోవైపు పంట పొలాలు ఇరువైపుల గ్రామాలు ఉన్నాయని తెలిపారు. కెమికల్ కంపెనీ ఏర్పాటు చేసినట్లయితే తాగు, సాగునీరు కలుషితమై రోగాల బారిన పడే పరిస్థితులు ఏర్పడతాయని అన్నారు పచ్చని పైర్ల వద్ద కెమికల్ కంపెనీ ఏర్పాటు చేయడం తగదన్నారు ఇప్పటికైనా పునరాలోచించి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ఫాస్ట్ ఫూడ్ సెంటర్లపై చర్యలేవి...!

ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు శూన్యం

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

జిల్లాలో విచ్చల విడిగా అవతరిస్తున్న పాస్ట్ ఫుడ్ సెంటర్లపై సంబంధిత అధికారుల నిఘా ఎక్కడ కనిపించడం లేదని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) జిల్లా అధ్యక్షులు జనగాం రాజు కుమార్ సోమవారం విమర్శించారు. ఆకలి మంటతో వచ్చిన మనిషికీ టేస్టీ సాల్ట్ రుచితో హెూటల్‌లు ఆసరా చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. పాస్ట్‌ఫుడ్ సెంటర్లలో తిన్న జనాలు కొత్త రోగాల బారిన పడుతున్నారన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ హెూటల్ నిర్వాహికులు వ్యాపారం చేస్తున్నా ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు చేయడం లేదన్నారు. అధికారుల తీరుతో పాస్ట్‌ఫుడ్ సెంటర్ల ఇష్ట రీతిగా నడుస్తున్నాయన్నారు. ఇకనైనా పాస్ట్ ఫుడ్, దాబా హెూటల్,రెస్టారెంట్ సెంటర్లపై ఫుడ్ సెక్యూరిటీ జిల్లా అధికారులు చర్యలు తీసుకోకపోతే ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రజా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని గంగాపూర్ గ్రామానికి చెందిన నీరడు రాజు (27) విద్యుదాఘాతంతో ఆదివారం మృతి చెందాడు. సోమవారం గంగాపూర్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడు రాజు అత్యంత క్రియలకు ఎఫ్డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డిలు హాజరై మృతుడి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కాణాలను అడిగి తెలుసుకుని ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుని కుటుంబానికి అండగా ఉంటామన్నారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండడంతో త్వరలోనే మృతుడి కుటుంబానికి రెండు లక్షల బీమా అందజేస్తామని, విద్యుత్ శాఖ ద్వారా వచ్చే రూ.5లక్షలు అందేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గడ్డం ప్రసాద్, అచ్చంగారి భాస్కర్, ఎంపీటీసీ ధనలక్ష్మి కృష్ణ, మాజీ ఎంపిటిసి గీతా రామ్ రెడ్డి, నాయకులు సుర్వీ కృష్ణ మూర్తి, బాలరాజు, వార్డు సభ్యులు దేవి రామచంద్రం, స్వరూప రామచంద్రం, ఐలేని యాదవ్, పవన్ సింగ్, పాండు సింగ్, జగన్నాథ్ సింగ్, రమేష్, కృష్ణ, తదితరులున్నారు.

గాడిపల్లిని పరమార్శించిన వంటేరు



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్‌ను సోమవారం ఆస్పత్రిలో ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, ఆకుల దేవేందర్ తదితరులు ఉన్నారు.